
కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 15, మే 2026 16 పేజీలు





పిఎంజె దోపిడి కేసు దర్యాప్తులో ఉంది
పూర్తి వివరాలు వెల్లడించలేం...
ఆయుధాలు అభరణాలు దొరకలేదు
ముగ్గురి అరెస్ట్
కరీంనగర్ సిపి గౌస్ ఆలం




# కొండను తవ్వి.. ఎలుకను పట్టె..?

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా తయారయ్యింది కరీంనగర్ కమిషనరేట్ పోలీ సుల పరిస్థితి అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కరీంనగర్ పిఎంజె నగల దుకాణం దోపిడి ఘటన జరిగి పది రోజులు గడిచిన తర్వాత ఇద్దరు దొంగలను, వారికి సిమ్ కార్డులు సరఫరా చేసిన వ్యక్తిని పట్టుకున్నామని పోలీసులు చెప్పడం చూస్తే వాస్తవం అనిపించక మానదు. అసలు దొంగలు దొరకనేలేదు, చోరీ సొమ్ము రికవరీ కాలేదు, అసలు నిందితుల ఆచూకీ లభ్యం కాలేదు ఇది స్వయాన పోలీసులు ఇచ్చిన ప్రెస్ నోట్‌లో ఉన్న విషయమే.. గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ అస్త్ర కన్వెన్షన్ హాల్లో మీడియా సమావేశంలో నిందితుల వివరాలను పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

2లో



## నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలి
### కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : జిల్లాలో నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సీఐ), స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (ఎస్ డబ్ల్యూసీ), నాబార్డ్, పరిశ్రమల శాఖ, ఎల్ డీ ఎం తహసీల్దార్లు, మార్క్ ఫెడ్, మార్కెటింగ్ శాఖ ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

2లో



## సూచికలు లేని చౌరస్తా..!

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు.

మెట్‌పల్లి,ప్రభాతవార్త: ప్రధాన చౌరస్తాలో రహదారి సూచికల బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో, తరచూ ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే.. మెటుపల్లి నుండి వెళ్లే ప్రధాన ఆర్ బి రహదారి వెల్లుల్ల గ్రామ శివారు దొంగల మర్రి చౌరస్తా వద్ద బండలింగాపూర్,మెట్ల చిట్టాపూర్,ఆత్మకూర్ వైపులకి వెళ్ళడానికి బిటి రహదారులు నిర్మించారు.

2లో



2లో

## ధాన్యం లిఫ్టింగ్‌లో జాప్యం లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలి

కొనుగోలు కేంద్రాల్లో పెండింగ్ నిల్వలు లేకుండా చూడాలి
జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని ప్రభాతవార్త: జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, లిఫ్టింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారు లను ఆదేశించారు. గురువారం కలెక్టర్ మంథని మండలం పుట్టపాక గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని, మంథని మార్కెట్ యార్డు సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వలు, లిఫ్టింగ్ పరిస్థితులను తనిఖీ చేశారు.

# కొండను తవ్వి.. ఎలుకను పట్టి..?

## పిఎంజె దోపిడి కేసు దర్యాప్తులో ఉంది

## పూర్తి వివరాలు వెల్లడించలేం...

## ఆయుధాలు ఆభరణాలు దొరకలేదు

## ముగ్గురి అరెస్ట్

## కరీంనగర్ సిపి గౌస్ ఆలం

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా తయారయ్యింది కరీంనగర్ కమిషనరేట్ పోలీసుల పరిస్థితి అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కరీంనగర్ పిఎంజె నగల దుకాణం దోపిడి ఘటన జరిగి పది రోజులు గడిచిన తర్వాత ఇద్దరు దొంగలను, వారికి సిమ్ కార్డులు సరఫరా చేసిన వ్యక్తిని పట్టుకున్నామని పోలీసులు చెప్పడం చూస్తే వాస్తవం అనిపించక మానదు. అసలు దొంగలు దొరకనేలేదు, చోరీ సొమ్ము రికవరీ కాలేదు,అసలు నిందితుల ఆచూకీ లభ్యం కాలేదు ఇది స్వయాన పోలీసులు ఇచ్చిన ప్రెస్ నోట్‌లో ఉన్న విషయమే.. గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ అస్త్ర కన్వెన్షన్ హాల్లో మీడియా సమావేశంలో నిందితుల వివరాలను పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

### పోలీసుల కథనం మేరకు..

కరీంనగర్ 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పిఎంజె జ్యువెలరీ షాపులో ఈనెల 3న గుర్తు తెలియని దుండగులు ఆయుధాలతో వచ్చి దోపిడీకి పాల్పడ్డారు.ఈ దోపిడీలో 161.4 తులాల బంగారు ఆభరణాలు, 112 క్యారెట్ల వజ్రాభరణాలు కలిపి మొత్తం రూ.82,02,000/ విలువైన ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. ఈ ఘటనలో నలుగురు సిబ్బంది గాయపడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. దర్యాప్తులో ఈ ఆపరేషన్‌ను ప్రస్తుతం బీహార్ జైలులో ఉన్న అంతర్రాష్ట్ర గ్యాంగ్ హ్యాండ్లర్ "**ది గోల్డెన్ థీఫ్**" గా పేరొందిన సుభోద్ సింగ్ ప్రణాళికా రచించి నిర్వహించినట్లు గుర్తించడం జరిగింది.ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జగీరా సింగ్‌ను బుధవారం సాయంత్రం 4 గంటల సమయంలో వెలిచాల ఎక్స్ రోడ్ వద్ద అరెస్ట్ చేశామన్నారు. మరో ఇద్దరు నిందితులు రవీష్ కుమార్ అలియాస్ ప్రద్యుమన్, మెహతాబ్ ఖాన్‌లను(సిమ్ కార్డులు సరఫరా చేసిన వ్యక్తి) బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకుని ట్రాన్సిట్ వారెంట్‌పై తీసుకురావడం జరిగింది. అనంతరం నిందితుడు రఘునాథ్ కర్మాకర్ విచారణలో"ది గోల్డెన్ థీఫ్"గా పేరొందిన సుభోద్ సింగ్ నాయకత్వంలో ఈ గ్యాంగ్ ఏర్పడినట్లు తేలింది. ఈ ముఠా ముందస్తుగా రేక్కీ నిర్వహించడం, నేరము చేసిన తరువాత తప్పించుకునే మార్గాలను గుర్తించడం, నకిలీ ఆధార్ కార్డులు, నకిలీ బైక్ నంబర్ ప్లేట్లు ఉపయోగించడం, తప్పుడు పేర్లతో లాడ్జలలో ఉండడం, ఆధునిక సాంకేతికత వినియోగించడం వంటి పద్ధతులతో ఆయుధాలతో దోపిడీలు నిర్వహించేది. సుభోద్ సింగ్,అతని అనుచరుల ప్రణాళిక ప్రకారమే నిందితులు రఘునాథ్ కర్మాకర్, రవిష్ కుమార్,రాధే అలియాస్ అభయ్ అలియాస్ ప్రమోద్ గోస్వామి, మిశ్రా, సూర్యమణి కుమార్ అలియాస్ సనోజ్ లు 2నెలల ముందే తెలంగాణకు వచ్చారు. తెలంగాణలోకి ప్రవేశించే ముందు జార్ఖండ్‌పశ్చిమ బెంగాల్ సరిహద్దులో మెహతాబ్ ఖాన్ వద్ద ఒక్కో సిమ్ కార్డును రూ.10,000 చొప్పున కొనుగోలు చేశారు. అనంతరం వీరు ఖమ్మం, సిద్ధిపేట, పెద్దపల్లి, కరీంనగర్ ప్రాంతాల్లో తిరుగుతూ జ్యువెలరీ షాపులు, బ్యాంకుల పై రేక్కీ నిర్వహించారు. చివరకు కరీంనగర్‌లోని పిఎంజె జ్యువెలరీ షాప్‌ను లక్ష్యంగా ఎంచుకుని పెద్దపల్లిలోని ఒక లాడ్జ్‌లో బస చేశారు. మే 1 న ధర్మపురిలోని విజయలక్ష్మి గెస్ట్ హౌస్‌కు మారి దోపిడీకి సిద్ధమయ్యారు. సుభోద్ సింగ్ అనుచరుల సమాచారంతో రఘునాథ్ కర్మాకర్ మంచిర్యాలకు వెళ్లి రైలులో చంద్రపూర్ సమీపానికి చేరుకున్నాడు. అక్కడ ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మే 2న గడ్‌చందూర్ పరిసరాల్లో ఆరు పిస్టల్స్ మ్యాగజైన్లు అందజేశారు. అనంతరం రఘునాథ్ కర్మాకర్ ఆయుధాలతో ధర్మపురికి తిరిగి వచ్చాడు.3న ఉదయం ఐదుగురు నిందితులు ధర్మపురిలో వారు ఉన్న లాడ్జ ఖాళీ చేసి రెండు బైక్‌ల



పై బయలుదేరారు. బ్యాగులను కొండ ప్రాంతంలో దాచిపెట్టి, అక్కడే వారి బైక్ నంబర్ ప్లేట్లు మార్చి, వెలిచాల ఎక్స్ రోడ్ వద్దకి చేరుకొని అక్కడ టిఫిన్ చేసి, దోపిడీ ప్రణాళికను మరోసారి చర్చించారు.ఉదయం 10:50 గంటల సమయంలో జ్యువెలరీ షాప్‌కు చేరుకున్నారు. ప్రణాళిక ప్రకారం రాధే అలియాస్ అభయ్ కస్టమర్‌లా షాప్‌లోకి వెళ్లి పరిస్థితిని గమనించాడు. రాధే మెస్సేజ్ ఇచ్చిన తర్వాత మిగతా నిందితులు లోపలికి ప్రవేశించి సిబ్బందిని ఆయుధాలతో బెదిరించారు. నగలు దోచుకుంటుండగా స్టాఫ్ ప్రతిఘటించడంతో నిందితులు వారి వద్ద ఉన్న ఆయుదాలతో స్టాఫ్ పై కాల్పులు జరిపారు. నిందితులు షాప్ నుండి పారిపోతూ వారు షాపులో దోచుకున్న ఒక ఆభరణాల బ్యాగ్‌ను తీసుకుని పారిపోయారు.హడావుడిలో మరో బ్యాగ్‌ను షాప్‌లోనే వదిలివేశారు. ముందుగా నిర్ణయించిన మార్గంలో ధర్మపురికి చేరుకున్నారు. సనోజ్, రాధే అలియాస్ అభయ్, ప్రద్యుమన్ గోదావరి నది ఒడ్డున పల్సర్ బైక్‌ను వదిలి నడుచుకుంటూ నది దాటి మంచిర్యాల నుంచి రైలులో పరారయ్యారు. మరోవైపు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జగీరా సింగ్ , మిశ్రా ఆభరణాల బ్యాగ్‌తో అపాచీ బైక్‌పై గుండాల అడవి ప్రాంతానికి వెళ్లారు. అక్కడ తెలుపు రంగు క్రెటా కారులో వచ్చిన వ్యక్తులకు బ్యాగ్ , బైక్ అప్పగించి సమీప రైల్వే స్టేషన్ ద్వారా బీహార్‌కు పారిపోయారు.నగల దుకాణం నుండి అపహరించిన సొమ్ము చేతులు మారిందని, అయితే విక్రయించే చోటు కనుగొన్నప్పటికీ సమాచారం లీక్ అయి ఎప్పటిలాగే కొనుగోలుచేసే వ్యాపారి జాగ్రత్తపడ్డాడని మిగతా నిందితులను,చోరీ సొమ్మును త్వరలోనే పట్టుకుంటామని సిపి స్పష్టం చేశారు.సాంకేతిక నిఘా ఆధారంగా ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఇప్పటివరకు 13 మంది నిందితులను గుర్తించాయి.ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, నకిలీ ఆధార్ కార్డులు, రూ.51,000 ల నగదు స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన నిందితులు,దోచుకెళ్లిన ఆభరణాల కోసం ఐదు ప్రత్యేక పోలీస్ బృందాలు గాలిస్తున్నాయి. పట్టుబడిన నిందితుల నుండి రూ.51,000 నగదు,2 ఫోన్ లు, 2 సిమ్ కార్డ్ లు,నకిలీ ఆధార్ కార్డు స్వాధీనం చేసుకున్నట్లు సిపి వెల్లడించారు. నిందితులు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జాగీర సింగ్ (41) వెస్ట్ బెంగాల్, రావిష్ కుమార్ అలియాస్ ప్రద్యుమన్ (23) భీహార్ , మెహతాబ్ ఖాన్ (32) వెస్ట్ బెంగాల్ లను కోర్టులో హాజరు పరిచనున్నట్లు తెలిపారు.. పరారీలో ఉన్న నిందితులు సుభోద్ సింగ్ (గ్యాంగ్ లీడర్), రాధే మిశ్రా అలియాస్ అభయ్ అలియాస్ ప్రమోద్ గోస్వామిమిశ్రా,సూర్యమణి కుమార్ అలియాస్ సనోజ్ లతో పాటు ఈ నేరంలో పాల్గొన్న వారిని శాస్త్రీయ ఆధారాలు, సీసీ ఫుటేజ్, సాంకేతిక విశ్లేషణతో గుర్తించి, అంతర్రాష్ట్ర పోలీసుల సమన్వయంతో త్వరలోనే అరెస్ట్ చేస్తామని తెలిపారు. నేరం చేసినవాళ్లు సొమ్ము మరొక ముఠాకు అప్పజెప్పడం, వాళ్ళు దానిని విక్రయించేందుకు మరొకరికి,అమ్మిన తర్వాత డబ్బు పంపిణీ మరొక విభాగం చూసుకుంటుందని ఈ తరహా ఆర్గనైజ్డ్ నేరాలు సుబోద్ ముఠా కే సాధ్యమన్నారు.అయితే కరీంనగర్ లో నేరం జరిగిన తర్వాత నిందితులు ధర్మపురి అటవీ ప్రాంతంలో పడేసిన సెల్ ఫోన్ డేటా పునరుద్ధరించడం ద్వారా గ్యాంగ్ వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపులు ముమ్మురం చేయడంతో ముగ్గురు పట్టుబడటం జరిగిందన్నారు.మొత్తం ఈ దోపిడి ఘటనలో ప్రత్యక్షంగా 5గురు పాల్గొన్నప్పటికీ మొత్తం 13 మంది ప్రమేయముందన్నారు. కరీంనగర్,ఆదిలాబాద్,పెద్దపల్లి,సిద్దిపేట,వికారాబాద్ జిల్లా పోలీస్ అధికారుల బృందం ఈ ఘటన జరిగినప్పటినుంచి నిందితుల ను పట్టుకునేందుకు సంయుక్తంగా పని చేసినట్లు తెలిపారు. 132మంది వివిధ స్థాయిలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో పనిచేయడంతో నిందితుల ఆచూకీ దొరికిందన్నారు. ఇతర నిందితుల కోసం దర్యాప్తు ఇంకా కొనసాగుతుందని, అదుపులోకి. తీసుకున్న ముగ్గురిని కోర్టులో హాజరు పరిచి, విచారణ కోసం కస్టడీ కోరుతామని కరీంనగర్ సిపి గౌస్ ఆలం వెల్లడించారు.

# సూచికలు లేని చౌరస్తా..!

### ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు.

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** ప్రధాన చౌరస్తాలో రహదారి సూచికల బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో, తరచూ ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.వివరాల్లోకి వెళితే..మెటుపల్లి నుండి వెళ్లే ప్రధాన ఆర్ బి రహదారి వెల్లుల్ల గ్రామ శివారు దొంగల మర్రి చౌరస్తా వద్ద బండలింగాపూర్,మెట్ల చిట్టాపూర్,ఆత్మకూర్ వైపులకి వెళ్ళడానికి బిటి రహదారులు నిర్మించారు. రహదారులు నిర్మాణం చేశారు కానీ,నిబంధనల ప్రకారం రోడ్డు ప్రక్కన ప్రమాద సూచికలు,వివిధ గ్రామాల దిశా నిర్దేశం బోర్డు, రోడ్డుపై ఎలాంటి రేడియం పెయింట్ లు వేయలేదు. దీంతో ఈరహదారి పై వాహన చోదకులు అతి వేగంతో వెళ్లడం..ఎలాంటి సూచికల బోర్డు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.ఇదే కూడలి రహదారి పై ఇటీవల తరచుగా ప్రమాదాలు జరుగగా..బండ లింగాపూర్ గ్రామానికి చెందిన గడ్డం మోహన్(27) అనే యువకుడు ఈనెల 13న ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో.. మోహన్ ను కారు అతి వేగంగా డీకొట్టడంతో సదరు యువకుడు మృతి చెందాడు.ఇలా తరచుగా ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుందని ఇకనైనా సంబంధిత అధికారులు లేదా ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని దొంగల మర్రి ప్రధాన కూడలి వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.





# ధాన్యం లిఫ్టింగ్‌లో జాప్యం లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలి

### కొనుగోలు కేంద్రాల్లో పెండింగ్ నిల్వలు లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**మంథని ప్రభాతవార్త:** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, లిఫ్టింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ మంథని మండలం పుట్టపాక గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని , మంథని మార్కెట్ యార్డు సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వలు, లిఫ్టింగ్ పరిస్థితులను తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద వేగవంతంగా కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగో లు చేసిన ధాన్యాన్ని ఎక్కువకాలం కేంద్రాల వద్ద నిల్వ ఉంచకుం డా వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం స్టాక్ పెండింగ్‌లో లేకుండా చూడాలని తెలిపారు.ప్రస్తుతం రోజుకు సుమారు 70 లారీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, అదనంగా మరో 30 నుంచి 40 లారీలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆర్టీఓ శాఖ, రవాణా ఏజెన్సీలకు సూచించారు. డీసీఎం వాహనాలను కూడా ధాన్యం రవాణాకు మళ్లించాలని ఆదేశించారు. అవసరమైతే కొద్ది రోజులపాటు ఇసుక రవాణా చేస్తున్న వాహనాలను కూడా ధాన్యం రవాణాకు వినియోగించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రానికి సమీపం లోనే రైస్ మిల్లులు ఉన్నచో ట్రాక్టర్ల ద్వారా కూడా ధాన్యాన్ని తరలించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా, లిఫ్టింగ్ ప్రక్రియలను సమన్వ యంతో నిర్వహించాలని తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, ఏడిఏ అంజని మిశ్రా, సహకార సంఘం సీఈవో మామిడాల అశోక్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** జిల్లాలో నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సీఐ), స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (ఎస్ డబ్ల్యూసీ), నాబార్డ్, పరిశ్రమల శాఖ, ఎల్ డీ ఎం తహసీల్దార్లు, మార్క్ ఫెడ్, మార్కెటింగ్ శాఖ ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఎఫ్ సీఐ, ఎస్ డబ్ల్యూసీ, మార్క్ ఫెడ్ తదితర శాఖల ఆధ్వర్యంలో పంట ఉత్పత్తుల నిల్వ కోసం గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. స్థలాలు గుర్తించాలని, నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, మార్క్ ఫెడ్ అధికారి హబీబ్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ నరసింహ, నాబార్డ్ డీడీఎం దిలీప్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, ఎస్ డబ్ల్యూసీ, ఎఫ్ సీ ఐ అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

పేరు మార్పు.నా పేరు అల్లెపు రాజేందర్, తండ్రి పేరు రాజం (రాజం). నేను పాస్పోర్ట్ తీసుకున్నప్పుడు, అందులో నా పేరు అల్లెపు రాజేందర్ అని, పుట్టిన తేదీ **04/07/1988** అని తప్పుగా పేర్కొనబడింది. ఇప్పుడు, నా ఆధార్, నా **10**వ తరగతి మెమో మరియు పుట్టిన తేదీ సర్టిఫికేట్ ప్రకారం నా పేరును అల్లెపు రాజేందర్ అని మరియు పుట్టిన తేదీ **04/07/1991** అని సరిచేయాలని నేను కోరుకుంటున్నాను.

# ధాన్యం లోడుతో రహదారిపై రైతుల ధర్నా

మిల్లుల నిరక్ష్య ్యంపై రైతుల మండిపాటు

రాజీవ్ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ధాన్యం దిగుమతిలో జాప్యం జరుగుతోందంటూ రైతులు గురువారం ఆందోళనకు దిగారు. సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామ పరిధిలో ఉన్న రైస్‌మిల్లు వద్ద రెండు రోజులుగా ధాన్యం లోడుతో వచ్చిన ట్రాక్టర్లు, లారీలను అన్‌లోడ్ చేయకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్లువద్దే వాహనాలు నిలిచిపోవడంతో రైతులు రాజీవ్ రహదారిపై ట్రాక్టర్లను అడ్డంగా నిలిపి బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీంతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రెండు రోజులుగా ధాన్యం లోడుతో వాహనాలు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తెలిపారు. ఎక్కువసేపు వాహనాల్లో ధాన్యం ఉండటంతో నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని, మరోవైపు డీజిల్, కూలీల ఖర్చులు పెరిగి అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు మిల్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని ఆరోపించారు. సమాచారం అందుకున్న సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. అనంతరం మిల్లు యాజమాన్యంతో చర్చించి అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించినట్లు తెలిసింది. రైతుల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని బాధితులు కోరుతున్నారు.

## నాడు తల్లి..నేడు తండ్రి మరణం

అనాథలుగా మారిన చిన్నారులు

గ్రామములో నెలకొన్న విషాదం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



కన్న తల్లి దండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన ఘటన గ్రామస్తులను కలచి వేసింది. మండలములోని వల్లంపట్ల గ్రామానికి చెందిన ఎరవెల్లి సుజాత పర్శరాములు భార్యా భర్తలు. వీరి అకాల మరణం అందరిని కంట తడి పెట్టించింది. కుటుంబ కలహాలతో భార్య సుజాత గత నాలుగు ఏండ్ల క్రితం మరణిం చగా, దైవ దర్శనానికి వెళ్లి గుర్తు తెలియని వాహనం ఢీకొని పర్శరాములు బుధవారం మర ణించినట్లు సమాచారం. వివరాల ప్రకారం మృతుడు పర్శరాములు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామశివారులో బుధవారం రోజున రాత్రి సమయంలో చర్లపల్లి క్రాస్ రోడ్డు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే మృతుడు ప్రయాణిస్తున్న టి ఎస్ 02 యు ఏ 1568 నెం గల కారును రోడ్డు పక్కన పార్క్ చేసి, రోడ్డు దాటే క్రమంలో ప్రమాదానికి గురై మృతి చెందినట్లు సమాచారం. మృతుడు గత నాలుగు నెలల నుండి కరీంనగర్ లో సోడా బండి నడిపిస్తూ జీవిస్తున్నాడు. మృతుని తల్లి లింగవ్వ ఫిర్యాదు మేరకు అక్కడి స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని పేర్కొన్నారు. అకాల మరణం చెందిన సుజాత పర్శరాములుకు కుమారుడు వినయ్, కూతుళ్లు ప్రసూన, శివ ప్రణీత ఉన్నారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాథ లుగా మిగిలిన పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ధర్మపురి, ప్రభాతవార్త.



ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎండపల్లి మండలం, కొత్తపేట గ్రామానికి చెందిన తరాళ్ల రాయమల్లు (65) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ధర్మపురి ఎస్ఐ మహేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపేట గ్రామానికి చెందిన రాయమల్లుతో పాటు కోడి ప్రవీణ్, తరాళ్ల ప్రవీణ్ మరో ముగ్గురు కలిసి కారులో హాజీపూర్ కు ఓ శుభకార్యానికి బయలుదేరారు. రాయపట్నం గ్రామ శివారులోని హనుమాన్ విగ్రహం సమీపం వరకు చేరుకోగా కారు నడుపుతున్న ప్రవీణ్ డ్రైవింగ్ పై నియంత్రణ కోల్పోయి కుడివైపు వెళ్ళి ట్రాక్టర్ ను ఢీ కొట్టాడు. ట్రాక్టర్ ను ఢీకొడుతూ పక్కనే నిలిపి ఉన్న మరో రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టాడు. కారులో ముందు సీటులో కూర్చున్న తరాళ్ల రాయమల్లు తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడు. కారులో ప్రయాణిస్తున్న మరో మిగతా వారికి సైతం గాయాలు కాగా చికిత్స కోసం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కోడి ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అన్నా ..చెల్లెలు మృతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:





మండలములోని పెద్దలింగాపూర్ గ్రామములో బుధవారం అన్న మృతి వార్త విన్న చెల్లెలు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మండలములో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ఇల్లంతకుంట మండల ములోని పెద్దలింగాపూర్ గ్రామములో బుధవారం రాత్రి బొప్ప బాలయ్య మృతి చెందగా అన్న మృతి చెందిన వార్త వినగానే మండలములోని తాళ్ళల్లపల్లి గ్రామము లో ఉంటున్న మృతుని చెల్లెలు కొలుపుల కనుకవ్వ గుండె పోటుతో గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇలాంటి సంఘటన జరిగే సరికి వారి కుటుంబాల్లో తీరని శోకం ఏర్పడిందని, మండలములోని రెండు గ్రామాలలో వార్త వినగానే ఒక్క సారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలంలోని వెల్లుల్ల శివారు దొంగల మర్రి చౌరస్తా వద్ద బండ లింగాపూర్ గ్రామానికి చెందిన గడ్డం మోహన్(27)అనే యువకుడు బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మెటుపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ కథనం ప్రకారం..బండలింగాపూర్ గ్రామానికి చెందిన గడ్డం మోహన్ (27) బుధవారం ఉదయం కథలాపూర్ మండలంలోని బంధువుల పెళ్లికి వెళ్ళాడు. వివాహం ముగించుకుని తిరిగి తన మోటార్ సైకిల్‌పై స్వగ్రామానికి తిరిగి వస్తుండగా..మధ్యాహ్నం 2: 40 గం.ల సమయంలో వెల్లుల్ల గ్రామ శివారులోని దొంగల మర్రి ఎక్స్ రోడ్ సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కమ్మర్పల్లి మండలం హసకొత్తూరు గ్రామానికి చెందిన శైలేష్ గౌడ్ తన కారు నెం ఏపి 28బి ఎన్ 6119 లో మెట్లచిట్టాపూర్ మీదుగా మెట్‌పల్లి వైపు వస్తు కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వెల్లుల్ల గ్రామ శివారులోని బండలింగాపూర్ ఎక్స్ రోడ్(మర్రి )వద్ద మోహన్ మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈప్రమాదంలో మోహన్ రోడ్డుపై పడిపోవడంతో తల వెనుక భాగంలో తీవ్ర రక్తగాయాలవగా..వెంటనే అతడిని చికిత్స నిమిత్తం మొదట మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం నిజామాబాద్‌లోని డ్రీమ్‌ల్యాండ్ హోప్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 8 గంటల సమయంలో మోహన్ మృతి చెందాడు. మృతుడి తండ్రి గడ్డం జనార్దన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ శైలేష్ గౌడ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. మెట్‌పల్లి సీఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు జరుగుతుందని ఎస్ ఐ పేర్కొన్నారు. మృతునికి 6నెలల క్రితమే వివాహం అవగా.. మృతుని భార్య, తల్లితండ్రుల రోదనలు చూపరులను కంట తడి పెట్టించాయి.

## కేసు నమోదు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలం లోని జాఫర్ఖాన్పేట్ గ్రామానికి చెందిన యువతీ యువకుడు ప్రేమ వివాహం చేసుకున్నారు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీసు వారు ప్రేమ జంటకు కౌన్సిలింగ్ చేసి గ్రామానికి పంపించారు ప్రేమ జంట ఇంటిపై అమ్మాయి తరపు బంధువులు మరియు స్నేహితులు అబ్బాయి ఇంటిపై దాడి చేసి కుటుంబీకులను గాయపరిచారు సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్ వెంకటేష్ తెలిపినారు భవిష్యత్తులో కూడా ఇటువంటి సంఘటనలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేసినారు.

## నేరాలు-దారుణాలు

## లారీ నుండి జారిన గ్రానైట్ బండ

-తప్పిన పెను ముప్పు..

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామం నుండి గురువారం మధ్యాహ్నం ఒంటి గంట సమయం లో గ్రానైట్ లారీ డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ అధిక లోడుతో అతి వేగంగా వెళ్లడం తో .పోరండ్ల గ్రామం లో లారీ నుండి గ్రానైట్ బండ జారి క్రింద పడింది ఆ సమయం లో రోడ్డుపై ఎవరు లేకపోవడం తో ఘోర ప్రమాదం తప్పింది. గనుల వ్యాపారులు ఇష్టారీతిన పరిమితికి మించి ఓవర్ లోడ్ తో వెళ్ళటం వలన ఇ లాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గనుల శాఖ అధికారులు పర్మిషన్ ఇచ్చినప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా వాళ్లకు సూచించాలన్నారు. ప్రభుత్వ ఖజానా నిండితే సరిపోదు, ప్రజల సౌకర్యార్థం కూడా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరారు.

## దాతల సాయం.. దక్కని ప్రాణం

బ్రెయిన్ స్ట్రోక్‌తో మహిళ కూలీ మృతి

రామన్నపేటలో విషాదం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



రెక్కాడితే గానీ డొక్కాడని ఓ నిరుపేద కుటుంబాన్ని విధి కబళించింది. కూలీ పనులు చేస్తేనే కుటుంబం గడిచే పరిస్థితుల్లో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి మృతిచెందడంతో రామన్నపేటలో విషాదం నెలకొంది. గ్రామస్తులు, దాతలు ముందుకొచ్చి వైద్యం కోసం సాయం అందించిన ప్రాణాన్ని కాపాడలేకపోయారు. వివరాల్లోకి వెళితే.. రామన్నపేట గ్రామానికి చెందిన కొడిముంజ లక్ష్మి (44) అనే మహిళ కూలీ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తుంది. భర్త నాగభూషణం సైతం గ్రామంలో కూలీ పనిచేసుకుంటూ వారి కూతుళ్ళ రేణు (9), హారిక(10) ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. అయితే లక్ష్మి గత కొన్ని నెలలుగా బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతుండగా చేతిలో చిల్లి గవ్వ లేక కరీంనగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం అందించేందుకు డబ్బులు కావాలని తెల్చిచెప్పారు. దీంతో లక్ష్మి పరిస్థితి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయగా గ్రామస్తులు, దాతలు కొంతమేర ఆర్థిక సాయాన్ని అందించారు. అయితే ఆ సాయం పూర్తిగా చికిత్స చేసేందుకు సరిపోలేకపోవడం, పరిస్థితి రోజు రోజుకు క్షీణించడంతో లక్ష్మి మృతిచెందింది. దీంతో చిన్నారులు తల్లి లేదని కన్నీటి పర్యంతమవ్వగా గ్రామస్తులు సైతం కంటతడిపెట్టారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోని చిన్నారులకు చేయూతనందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎండి సలీం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ సలీం(46) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. బంధువుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మహమ్మద్ సలీం ఈనెల 4న, హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామము నుండి తన స్వగ్రామమైన ధర్మారం గ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా రాజపల్లితోకలపల్లి గ్రామాల మధ్య కారు సలీం ప్రవాహనాన్ని వెనుక నుండి వచ్చి ఢీ కొట్టింది. దీంతో సమీప బంధువులకు సమాచారం రావడంతో హుజురాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడనుండి జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడి వైద్యుల సూచన మేరకు వరంగల్ లోని అమృత న్యూరో కేర్ సెంటర్లో చికిత్స పొందాడు. ఇక్కడ పరిస్థితి విషమించడంతో వరంగల్ లోని ఎంజీఎం ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. కాగా సలీం పాషా ఎన్ఎస్ యూఐ, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకునిగా పని చేసి మంచి పేరు సంపాదించాడు. హుజురాబాద్ నియోజకవర్గమే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి. సలీం తన రాజకీయ ప్రస్థానంలో ఇప్పటి వరకు ఏ పార్టీలో చేరకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ వచ్చాడు.




# విద్యార్థులు వేసవి శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా విద్యాధికారి కే.రాము**

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 6వ తరగతి నుండి 9 వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిబిరంను పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ వేసవికాలంలో సమయాన్ని వృధా చేయకుండా ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో విద్యార్థులు కుట్టుపని, మ్యూజిక్, డ్రాయింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, చెస్, సింపుల్ సైన్స్ ఎక్స్పరిమెంట్, ఇన్డోర్ గేమ్స్, మోడలింగ్, మ్యాథమేటిక్స్, క్విజ్, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ వంటి అంశాలు నిపుణులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, 100 మంది విద్యార్థులకు అవకాశం ఉందని ఆసక్తి గల విద్యార్థులు పాఠశాలలో ప్రవేశం పొందవచ్చని, అల్పాహారం, నీటి వసతి అందుబాటులో ఉందన్నారు. పదవ తరగతి రిమీడియల్ తరగతులను విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల మండలంలో ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ నందు ఉత్తమ గణాంకాలు నమోదు చేసుకున్న ఉపాధ్యాయులకు ప్రశంస పాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్, ఉపాధ్యాయులు, సిఆర్పి లు గంగాధర్, సత్యనారాయణ, జ్యోతి,మాన్వితలు పాల్గొన్నారు

## మోహనరావుపేట రైతు వేదికలో రైతులకు అవగాహన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని కోరుట్ల మండలం మోహనరావుపేట గ్రామ రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బి. సౌజన్య మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేపట్టాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, యూరియా వాడకాన్ని తగ్గించడం, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ పద్ధతులు పాటించడం, మార్కెట్ లో గిరాకీ ఉన్న వరి రకాలు పండించడంపైన అవగాహన కల్పించారు. వరిలో పంట అవశేషాలను తగులబెట్టకుండా కలియదున్నాలని ఏఈవో ఫమీనా యాస్మిన్ సూచించారు. అభ్యుదయ రైతులు ఎ.వేణు, బి.సతీష్ మాట్లాడుతూ రైతుల పంటల ఉత్పత్తి, మార్కెటింగ్ సమస్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో మోహనరావు పేట సర్పంచ్ ఎస్. లతిక నరేష్, చిన్న మెట్పల్లి సర్పంచ్ అబ్దుల్ రహీం, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ బాడీ సమావేశం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

తెలంగాణ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ బాడీ సమావేశం హైదరాబాదు లోని డీహెచ్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫార్మసీ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఫార్మసీ అధికారుల సర్వీస్ సమస్యలు, పదోన్నతులు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై చర్చించి పరిష్కారానికి కమిటీకి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. పని ఒత్తిడి చాలా ఉండుటవలన, ప్రతి ఇనిస్టిట్యూట్లో అదనపు ఫార్మసీ ఆఫీసర్ పోస్ట్ సాంక్షన్ చేయాలని, కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్, అసోసియేట్ ప్రెసిడెంట్ శరత్, కార్యదర్శి సురేష్, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.




## జోగన్ పల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం లో భాగంగా నిర్మాణం పూర్తి చేసుకొని గురువారం రోజున ఇంద్రాల నితీష అశోక్ లు నూతన గృహన్న జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.రాజా గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు ప్రారంభించారు. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.. అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కి లబ్ధిదారులు ఇంద్రాల నితిష అశోక్ లకు నూతన వస్త్రాలు సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. జువ్వాడి కృష్ణారావు కి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సాలువతో సన్మానించి, మాకు ఇంటి మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి, జువ్వాడి కుటుంబానికి రుణపడి ఉంటామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మార్వో కృష్ణ చైతన్య, జోగన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గీతా రాణి , కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, జోగన్ పల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వేల్పుల అంబేద్కర్,వార్డు సభ్యులు ఏలేటి గోపాల్ రెడ్డి , సైదు గంగాధర్, పైడిమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మరిపెల్లి జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## జగ్గని ఒర్రె ప్రక్షాలన పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**మల్యాల/ ప్రభాతవార్త**



మల్యాల మండల కేంద్రంలో గల జగ్గని ఒర్రె ను రూ 2,4 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మరమ్మతు పనులకు గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు, దశాబ్దాల కాలంగా ఈ ప్రాంత ప్రజలు ఒర్రె వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ప్రక్షాలన కోసం ఏళ్ల తరబడి సమస్య పరిష్కరించాలని కోరారు, ఇదే సమస్యపై నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే సత్యం కూడా అసెంబ్లీలో ప్రస్తావించారు, ఎట్టకేలకు మరమ్మతు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఎమ్మెల్యే సత్యం ఈ మేరకు సంబంధిత నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టారు, ఇదిలా ఉండగా, రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మడలేశ్వర స్వామి ఆలయం లో జరుగుతున్న బోనాల పండుగకు ఎమ్మెల్యే పాల్గొన్నారు, ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు, కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జయ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మండలం కల్వకోటలో జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థిలకు గురువారం గ్రామ సర్పంచ్ గుగ్గిల రమేష్ విద్యార్థులను,వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముమ్ముందు ప్రభుత్వ పాఠశాలలో 100!! రిజల్ట్ తీసుకురావాలని, అత్యధిక మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఈ సంవత్సరం నుండి ప్రవేటు దీటుగా స్కూల్ యూనిఫామ్, నోట్ బుక్స్, మార్నింగ్ స్నాక్స్ వంటి సదుపాయాలు కల్పిస్తుందన్నారు. అత్యధిక మార్కులు సాధించిన పిల్లలకు ముందు భవిష్యత్తులో గూడా మార్కులు తీసుకురావాలని, ఊరి పేరును మొదటి స్థానంలో ఉంచాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొద్దు నరేష్ న్యాయవాది, సుధాకర్, వార్డు నెంబర్లు నవీన్, సుమేరా, అనీష్, మోసిన్, పంచాయతీ కార్యదర్శి ఇళయచంద్ర, హై స్కూల్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్యాస్ స్టవ్ వెలిగిస్తూ వృద్ధురాలి నిప్పులు చికిత్స పొందుతూ మృతి

**భీమారం, ప్రభాతవార్త:**

టీ తయారు చేసుకుందామనుకున్న ఆ వృద్ధురాలి ఆశ చివరకు ఆమె ప్రాణాలనే బలితీసుకుంది. గ్యాస్ వెలిగించే క్రమంలో జరిగిన ప్రమాదం ఒక కుటుంబాన్ని విషాదంలో నెలకొంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం భీమారం మండలంలోని దేశాయిపేట గ్రామానికి చెందిన ఎగుర్ల లక్ష్మీ మ్రదేవి (82) ఈనెల 12వ తేదీన ఉదయం టీ పెట్టుకోవడానికి స్టవ్ వెలిగించింది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ఆమె చీర కొంగుకు మంటలు అంటుకున్నాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో లక్ష్మీ మ్రదేవి తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతూ నిన్న సాయంత్రం ఆమె మృతి చెందింది. మృతురాలి చిన్న కుమారుడు మల్లయ్య ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్లు వివరించారు.

## అబాకాస్ వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మండలంలోని కట్లకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో అబాకాస్ వేసవి శిక్షణా తరగతులు గురువారంప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోకల సుమలత మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు గణితం లో వేగం, ఖచ్చితత్వం పెంచడానికి అబాకాస్ ఉపయోగ పడుతుందన్నారు. పాఠశాలలో గత విద్యా సంవత్సరం 202526 లో పాఠశాలకు 90!! కంటే ఎక్కువ హాజరు ఐన ముగ్గురు విద్యార్థులు కుంబాల మోన్య, బుయ్య నిత్య శ్రీ, మారంపెల్లి అభిత శ్రీ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్ట్ విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేశారు. విద్యార్థుల మెగా పీటీమ్ లో భాగంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గద్దం జలెంధర్ రెడ్డి, వార్డు మెంబర్ ఎడమల రాజేందర్ రెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ నూతిపెల్లి శంకర్, ఎపీసీ చైర్మన్ నూతిపెల్లి లత, గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆదిరెడ్డి ,మారంపెల్లి నర్సయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాప్యం చేయవద్దు

**-కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: మే 14, ప్రభాతవార్త:**



గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకమైన ఇందిరమ్మ ఇండ్లను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు. మండలాల వారీగా మంజూరైన ఇండ్ల సంఖ్య, ఇప్పటివరకు పునాది స్థాయికి వచ్చినవి, శ్లాబ్ స్థాయికి చేరినవి, పూర్తయిన ఇండ్ల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అటవీ భూముల్లో ఉన్నందున నిబంధనల కారణంగా నిలిచిపోయిన ఇండ్ల జాబితాను ప్రత్యేకంగా పరిశీలించారు. జాప్యానికి గల కారణాలను ఎంపీడీవోల నుంచి అడిగి నివేదికలు తీసుకున్నారు.పేదల సొంతింటి కల నెరవేరాలంటే అటవీ శాఖ సహకారం చాలా అవసరం" అని కలెక్టర్ పేర్కొన్నారు. అటవీ అనుమతులకు సంబంధించిన ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన క్లియర్ చేయాలని ఖానాపూర్ ఫారెస్ట్ డివిజనల్ అధికారి రేవంత్ చంద్రకు సూచించారు. అటవీ, రెవెన్యూ, హౌసింగ్ శాఖలు సమన్వయంతో పనిచయాలన్నారు. ఎంపీడీవోలకు కీలక సూచనలు పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిశీలించి అర్హుల జాబితాను ఫైనల్ చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పా టించాలని, ఎలాంటి సాంకేతిక సమస్యలు ఎదురైనా వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, ఖానాపూర్ ఫారెస్ట్ డివిజనల్ అధికారి రేవంత్ చంద్ర, జిల్లా హౌసింగ్ పీడీ, అన్ని మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, అటవీ రేంజ్ అధికారులు, ఏఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు శుద్ధ జలం అందించాలి

కలెక్టర్ కె హరిత

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 14, ప్రభాతవార్త :**



వేసవి కాలం నేపథ్యంలో ప్రతి గ్రామానికి మిషన్ భగిరత పథకం ద్వారా శ్రద్ధ జలంను అందించాలని కలెక్టర్ కె హరిత అన్నారు. గురువారం కెరమెరి మండలంలోని ధనోరా గ్రామము మిషన్ భగిరత పంపు హౌస్ లను సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. పంపు హౌస్ నుండి వచ్చే మండలాలకు త్రాగు నీరును పంపింగ్ చేస్తారని గ్రామాలకు నీరు అందుతుందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా త్రాగునీరుకు ఇబ్బందులు లేకుండా ప్రతి గ్రామానికి పంపింగ్ చేయాలన్నారు. మోటార్లు, పైపు లైన్ లు ఏమైనా లికేజిలను మర్మతులు చేసుకోవాలన్నారు. తాగు నీరును నిరంతరం సరపరా అయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు అనంతరం కెరమెరి మండలలోని కొఠారి కోలంగూడ గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రకాష్ రావు తో కలిసి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామానికి 110 ఇండ్లను మంజూరు చేయగా 108 ఇండ్ల పనులను ప్రారం భించడం జరిగిందని, 7 ఇండ్లు పూర్తయ్యాయన్నారు. మిగితా ఇండ్లు వివిధ దశలో వున్నాయని, ఇందులో 86 ఇండ్లు స్లాబ్ వేసేందుకు సిద్దంగా వున్నాయన్నారు. లబ్దిదారులు తమ ఇండ్లను పూర్తి నాణ్యతతో నిర్మించుకోవలని, గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రతి రోజు లబ్దిదారులతో మాట్లాడి ఇళ్ళ నాణ్యతను పరిశీలించి త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో గృహ నిర్మాణ శాఖ అధికారులు లబ్ది దారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 14, ప్రభాతవార్త



రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యంను కేటాయిం చిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగు తుందని, ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో హాజీపూర్, లక్షెట్టిపేట మండలాల తహసిల్దార్లు పుష్పలత, దిలీప్ కుమార్ లతో కలిసి రాజరాజేశ్వర రైస్ మిల్ ను సందర్శించి ప్రక్రియ పరిశీలించిన అనంతరం గాయత్రి రైస్ మిల్ లో ఏర్పాటు చేసిన గోదామును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి జిల్లాలో గుర్తించిన గోదాములలో నిల్వ చేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం దెబ్బతినకుండా గోదాములలో నిల్వ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో లారీలు, హమాలీల కొరత, సమస్య లేకుండా ధాన్యం దిగుమతి త్వరగా పూర్తిచేసే విధంగా రైస్ మిల్లులు, లారీల యజమానులు, సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.అనంతరం లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం, గోదామును దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

ప్రభుత్వ విప్ విజయరమణరావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు సబ్ సెంటర్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్యవర్తుల చేతిలో నష్టపోకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు.రైతులు నాణ్యమైన మొక్కజొన్నను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, పలు గ్రామాల సర్పంచ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్

**ఓదెల,ప్రభాతవార్త:**



ఓదెల మండలం గోపరపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన పరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేణి విజయ నాగరాజు ఈ సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అభిషేకం, నవగ్రహాల పూజల తో పాటు ఎల్లమ్మ తల్లికి పట్టువస్త్రాల అలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని గౌడ సంఘం ఆధ్వర్యంలో తోట ఐలయ్య గౌడ్ నిర్వహించారు.ఈ సందర్భంగా హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ ఎల్లమ్మ తల్లికి అభిషేకం ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మికత వాతావరణం నెలకొల్పిందిఈ కార్యక్రమంలో కాసారపు చిన్న ఐలయ్య, కాసారపు బిక్షపతి, మహేశ్వర్ గౌడ్, తోట గట్టయ్య ,మల్లయ్య, రమేష్, ముంజల మల్లయ్య, లింగయ్య మరియు కొలనూర్ హరిపురం , గోపరపల్లి గ్రామల మహిళలు పాల్గొన్నారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.

## ప్రభుత్వ విప్, కలెక్టర్ ను కలిసిన టీఎన్జీఓ నూతన కార్యవర్గం

వరుసగా నాలుగవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ సంఘం నూతన కార్యవర్గం గురువారం రోజున జిల్లాలోని పలువురు ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసింది. జిల్లాలోని అన్ని యూనిట్ల ఎన్నికలతో పాటు జిల్లా కార్యవర్గ ఎన్నికలు ముగిసి, నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఈ భేటీలు జరిగాయి. వరుసగా నాలుగవ సారి టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై రికార్డు సృష్టించిన బొంకూరి శంకర్, మొదటి సారిగా జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన అయిరెడ్డి సందీప్ రెడ్డి తమ కార్యవర్గంతో కలిసి తొలుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావును ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం, ఫలాల బుట్టను అందజేశారు. ఎమ్మెల్యే విజయరమణా రావు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య వారధిలా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వరుసగా నాలుగోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన బొంకూరి శంకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యదర్శి సందీప్ రెడ్డితో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను కలెక్టర్ ఈ సందర్భంగా పరిచయం చేసుకున్నారు. అనంతరం జిల్లా పరిపాలన అధికారి ప్రకాష్‌ను కలిసి సన్మానించిన నూతన కార్యవర్గం, ఆయనకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ





కార్యక్రమాల్లో టీఎన్జీఓ అసోసియేట్ అధ్యక్షురాలు అనితతో పాటు స్వప్న, సౌమ్య, శిల్ప, భాగ్యమ్మ, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్, మహేందర్ రెడ్డి, రాజశేఖర్, నిశాంత్, రాజిరెడ్డి, శివ, రామచంద్రం, ప్రచేతన్, ప్రేమ్ సాగర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు రహదారులపై అక్రమ ఆక్రమణల తొలగింపుపై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ గురువారం 22వ, 12వ, 6వ వార్డుల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మురికి కాలువల శుభ్రపరిచే పనులను తనిఖీ చేస్తూ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తూ రోడ్లపై ఏర్పాటు చేసిన అడ్వర్టైజ్మెంట్ బోర్డులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని గుర్తించిన కమిషనర్, అట్టి బోర్డులను వెంటనే తొలగించాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది వాటిని తొలగించారు. అలాగే రోడ్లపై జ్యూస్ బండ్లు, పానీపూరి బండ్లు, అరటితోపుడు బండ్లు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని పేర్కొంటూ, అలాంటి ఆక్రమణలను



తొలగించాలని అధికారులకు సూచించారు. వార్డుల్లో పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ చిట్యాల రాజ్‌కుమార్, సానిటరీ ఇంచార్జ్ ముజీబ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెళ్లికి నిరాకరించిందని యువతి దారుణ హత్య

నిందితుడిని అరెస్ట్ చేసిన బసంతనగర్ పోలీసులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రేమ పేరుతో వెంటపడి, పెళ్లికి నిరాకరించిందనే కోపంతో ఓ యువతిని గొడ్డలితో నరికి చంపిన దారుణ ఘటన పుట్నూర్ గ్రామంలో కలకలం రేపింది. బసంతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ హత్యకు సంబంధించిన వివరాలను పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పుట్నూర్ గ్రామానికి చెందిన హార్వెస్టర్ డ్రైవర్ వేల్పుల స్వామి, అదే గ్రామానికి చెందిన భౌతు సుమలత (36) గత 10 సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. అయితే స్వామి తాగుడుకు బానిస కావడంతో, ఆ అలవాటు మానుకుంటేనే పెళ్లి చేసుకుంటానని సుమలత అతడిని దూరం పెట్టింది. స్వామి ఎన్నిసార్లు ఫోన్ చేసినా నెంబర్ బ్లాక్ చేయడంతో, ఆమె వేరే వ్యక్తిని పెళ్లి చేసుకుంటుందేమోనని అనుమానం పెంచుకున్నాడు. ఇదే విషయంపై గొడవ జరగగా, "నా ఇష్టం ఉన్న వారిని పెళ్లి చేసుకుంటాను" అని సుమలత చెప్పడంతో ఆమెపై పగ



పెంచుకున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 12వ తేదీ రాత్రి 11:40 గంటల సమయంలో స్వామి గొడ్డలితో సుమలత ఇంటికి వెళ్లి, మంచంపై నిద్రపోతున్న ఆమె తలపై బలంగా నరికాడు. దీంతో సుమలత అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అనంతరం గొడ్డలిని గ్రామ శివారులోని వాగులో పడవేసి, రక్తపు మరకలు ఉన్న బట్టలు మార్చుకుని ఏమీ తెలియనట్లు ఇంట్లో పడుకున్నాడు. మరుసటి రోజు ఉదయం పోలీసులు గ్రామానికి రావడంతో పారిపోయి తలదాచుకున్నాడు. డబ్బుల కోసం తిరిగి ఇంటికి వస్తుండగా తక్కళ్లపల్లి సబ్ స్టేషన్ సమీపంలో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసినట్లు చేసినట్లు ఏసీపీ తెలిపారు. నిందితుడి నుండి గొడ్డలి, మోటార్ సైకిల్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేసును ఛేదించిన పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ శ్రీధర్, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

# మెట్‌పల్లి వార్త



## పారిశుధ్య కార్మికురాలిపై వీధి కుక్కల దాడి

పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ లింబాద్రి

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలోని 6వ వార్డులో విధి నిర్వహణలో ఉన్న పారిశుధ్య కార్మికురాలు స్వప్నపై గురువారం ఉదయం వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటనలో ఆమె ముఖం, కాలిపై తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఒంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ఆసుపత్రికి చేరుకుని స్వప్నను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ యంత్రాంగం బాధితురాలికి అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో 84వ భగవద్గీత జ్ఞాన యజ్ఞం

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్రావుపేట తిరుమల అపార్ట్మెంట్స్ లో 84వ భగవద్గీత జ్ఞాన యజ్ఞం ఈ నెల 18 నుండి 31 వరకు ప్రతిరోజు సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గీత సత్సంగం వ్యవస్థాపక అధ్యక్షులు చీలమంతుల ఛత్రపతి గురూజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి ఉచితంగా భగవద్గీత పుస్తకాలు అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుమల అపార్ట్మెంట్స్‌లో గీతా జ్ఞాన యజ్ఞం కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్, మర్రి భాస్కర్, మేన్నేని వేణురావు, కల్వకుంట్ల అనిల్ రావు, గుంటుక రమేష్, పోతూ నాగార్జున, బాస నీలకంఠం, తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

వల్లంపహాడ్ వాసి మృతి

ఘటనాస్థలాన్ని పరిశీలించిన పోలీసులు

ఎండపల్లి ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి సబ్‌స్టేషన్ సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపహాడ్ గ్రామానికి చెందిన ఎర్రవెల్లి పరుశురాం (48) మృతి చెందినట్లు అనధికారిక సమాచారం అందింది. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ. రాం నర్సింహారెడ్డి, వెల్గటూరు ఎస్ఐ పులిచెర్ల ఉదయ్ కుమార్ ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన పోలీసు శాఖ నుంచి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రజలను అప్రమత్తం చేసేందుకే కార్డెన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం

-మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్

రామగిరి ప్రభాతవార్త:



సమాజంలో నానాటికి పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో భాగంగా ప్రజలు అప్రమత్తం చేసేందుకు గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని కల్వచర్ల గ్రామంలో గురువారం ఎస్సై తాడవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు గ్రామంలో తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీలో సరైన పత్రాలు లేని 69 బైక్ లను సీజ్ చేయడంతో పాటు 08 నంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల ఆవశ్యకత, సైబర్ క్రైం, గ్రామాల్లోకి వచ్చే అనుమానిత వ్యక్తుల విషయంలో అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ బాధితులు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు ఐక్యమత్యంగా ఉంటూ శాంతియుతంగా మెలగాలని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. యువకులు చెడు వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి రవాణా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎవరైనా భూ కబ్జాలకు, భూ సంబంధిత గొడవల్లో పాల్గొని అమాయకులను మోసం చేస్తే కఠిన చర్యలుంటాయని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం ఎస్సైలు తాడవేని శ్రీనివాస్, రవి కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో పది శాతం (10శాతం) విద్యార్థుల ఎన్రోల్మెంట్ గురించి తీర్మానం చేశారు. ఈ సమావేశంలో మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు అనగా ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్యం, మంచినీటి వసతి, మరియు మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని, పిల్లల భద్రత, డ్రగ్స్ నివారణ, మరియు ఆరోగ్య రక్షణకు సంబంధించి చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం చంద్ర మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం సోమ టి. దివ్య, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నాల పాఠశాలలో విద్యా వారోత్సవాలు

మంథని రూరల్ ప్రభాతవార్త : మండలంలోని కన్నాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



పాఠశాలలో డిజిటల్ తరగతులు, సోలార్ పానల్, విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ డ్రెస్సులు అన్ని ప్రభుత్వ సహకారం తో అందజేస్తున్నామని ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపవలసిందిగా ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల వంగల కీర్తన, ఉపాధ్యాయులు కె శ్రీనివాస్, రాధిక, సావిత్రి, శ్రీలత, వెంకటేశ్వర్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు, మమత తో పాటు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయాలనీ రోడ్డెక్కిన రైతన్న

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి పండించిన పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయాలనీ మండలములోని ఆయా గ్రామాల రైతులు రోడ్డెక్కారు. ఇల్లంతకుంట, వంతడుపుల రహదారిపై బైటా యించి నిరసన తెలిపారు. అనంతరం ర్యాలీతో వెళ్లి మండల కేంద్రములోఉన్న వివేకానంద చౌరస్తా వద్ద రాస్తా రోకో చేపట్టారు. అధికారులు ఆలస్యంగా రావడముతో రైతుల ఆందోళన ఉద్రిక్తంగా కొనసాగింది. ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. నడి రోడ్డుపై వంటా వార్పు చేపట్టారు. ఈ సీజన్‌లో భారీ ఆశలతో పొద్దు తిరుగుడు సాగు చేశామని, కానీ పంట చేతికి వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో ప్రైవేట్ వ్యాపారులు చాలా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన చెందారు. పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదని వాపోయారు. ముఖ్యంగా ఎరువులు, విత్తనాలు, కార్మిక ఖర్చులు పెరిగిపోయాయని మద్దతు ధరతో పాటు ప్రభుత్వం పంటను కొనుగోలు



చేయకపోవడం రైతులను తీవ్ర నిరాశకు గురి చేస్తోందని అన్నారు. ఇప్పటికే అప్పులు చేసి పంట సాగు చేశామని, ఇప్పుడు పంట అమ్ముడుపోక కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిందని కన్నీటి పర్యంతమయ్యారు. ట్రాఫిక్ జామ్ ఏర్పడటముతో పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేసే ప్రయత్నం చేశారు. స్థానిక అధికారులతో చర్చలు జరిపిన ఫలితం కనిపించకపోవడముతో ధర్నా యధా విధిగా కొనసాగించారు. అయితే రైతులు మాత్రం ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని భీష్మించుకొని ఉండటంతో సమాచారం తెలుసుకున్న కరీంనగర్ మార్క్ఫెడ్ డి ఎం హబీబ్ ఖాన్ వచ్చి భరోసా ఇవ్వడముతో రైతులు ధర్నా విరమించారు. అయితే రైతుల ఆందోళనకు ఎలాంటి పరిష్కారం లభిస్తుంది అనేది వేచి చూడాల్సిందే

## వడ్లు కొనకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తం

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్లపల్లి మండలం గోపాల్ రావుపల్లె గ్రామ పలువురు రైతులు రోజులు గడుస్తున్న కొనుగోలు సెంటర్ లో ఉన్న వరి ధాన్యం కొనకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం లోపు వడ్లు కొనకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని రైతులు పేర్కొన్నారు. వర్షాలు పడితే ధాన్యం మొలకలు వచ్చే పరిస్థితి ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మ్యాచ్చుర్ వచ్చి రోజులు గడుస్తున్న ధాన్యం కొనుగోళ్ల జరపకపోవడంపై రైతులు మండిపడ్డారు. అలాగే గ్రామ సర్పంచ్ గుండు ప్రేమ్ మాట్లాడుతూ అన్నదాతలను ఆదుకునే చర్యలు అధికారులు చేపట్టాలి అని అన్నారు. మ్యాచ్చుర్ వచ్చిన సైతం ధాన్యం కొనుగోళ్లు చేపట్టక పోవడం ఏంటని ప్రశ్నించారు. గ్రామంలో నిర్మించిన గోదాములో ధాన్యం నిల్వ



చేయడానికి సైతం రైతులు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో అధికారులు ముందస్తు చర్యలు చెపేడితే మంచిది అని తెలిపారు. రైతులకు ఇబ్బంది కలిగితే రైతంగం పక్షాన మండల కేంద్రంలో ధర్నాకు సిద్ధమని తెలిపారు.

## 22న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ నెల 22వ తేదీన శుక్రవారం జిల్లా స్థాయి సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 22 వ తేదీన శుక్రవారం జిల్లాస్థాయి సభ నిర్వహణపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సమీక్షించారు. ఆరు గ్యారంటీలు వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో కరపత్రం రూపొందించాలని, దానిని కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు. లబ్ధిదారుల అభిప్రాయాలను అందరికీ వివరించాలని పేర్కొన్నారు. మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, వివిధ పథకాల లబ్ధిదారులను ఆహ్వానించాలని ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సభలు తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) స్వాగతోపన్యాసం, పరిచయం అలాగే సీఎం గారి సందేశం వినిపించాలని సూచించారు. ఇప్పటి దాకా అమలు చేస్తున్న వాటిపై చర్చించాలని, భవిష్యత్లో చేపట్టనున్న పనులపై తీర్మానాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల 18 నుంచి పర్యాటక శాఖ, యువజన వారోత్సవాలుఈ నెల 18 వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పర్యాటక శాఖ,



యువజన వారోత్సవాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 18 వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 2 కే రన్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీన షెడ్యూల్ ప్రకారం ప్లే అండ్ పార్టిసిపేట్ స్పోర్ట్స్ డే లో భాగంగా సమ్మర్ క్యాంప్ కార్యక్రమాలకు హాజరవుతున్న పిల్లలతో స్పోర్ట్స్ డే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ నెల 22 వ తేదీన పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, అదే రోజు జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, 23 వ తేదీన మెగా జాబ్ మేళా చేపట్టాలని తెలిపారు. మిగతా కార్యక్రమాలు ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, పరిశ్రమల శాఖ అధికారులు హనుమంతు, భారతి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు

## నత్త నడకన ప్యాక్స్ కొనుగోలు కేంద్రం



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని జంగంరెడ్డిపల్లె గ్రామములో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నత్తనడకన ఉందనే విమర్శలు రైతుల నుండి వస్తున్నాయి. ఆరంభ షూరత్వం లాగా అధికారులు, సర్పంచుతో ప్రారంభోత్సవం చేసిన ఇప్పటి వరకు వరి ధాన్యం తూకం సరిగా జరగడం లేదని గ్రామ రైతులు వాపోయారు. ఇప్పటి వరకు మూడంటే మూడు లారీల ధాన్యం మాత్రమే తూకం వేసి మిల్లులకు తరలించినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రములో ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు

## పెద్దలింగాపూర్ లో బడిబాట కార్యక్రమం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని పెద్దలింగాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి ఆధ్వర్యంలో గురువారం బడి బాట నిర్వహించారు. సర్పంచ్ గన్నారం వసంత నర్సయ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. చుట్టూ ఉన్న గ్రామాల విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ ఎల్లవేణి రమేష్ కమిటీ చైర్మన్ కొట్టె రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలి



గంభీరావుపేట, ప్రభాతవార్త

:కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు మండలంలోని మల్లారెడ్డిపేట, ముస్తాఫానగర్ గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. కొనుగోలు లారీల కొరత లేకుండా వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని లింగన్నపేట శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్, లక్ష్మీనారాయణ ఇండస్ట్రీస్, కొత్తపల్లిలోని వాయుపుత్ర ఇండస్ట్రీస్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం లారీలను వెంట వెంటనే అన్ లోడింగ్ చేయించాలని ఆదేశించారు. హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. పరిశీలనలో తహసీల్దార్ మారుతి రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో బడిబాట ర్యాలీ



గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీ గురువారం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నుండి ర్యాలీని ప్రారంభించారు. బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, మండల విద్యాధికారి గంగారాం, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, డిజిటల్ తరగతులు, ఏఐ ఆధారిత అభ్యాసం, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాలు, తదితర మౌలిక వసతుల గూర్చి వివరించారు. ప్రతి చిన్నారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నూరు శాతం నమోదు సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## సత్తె పిరిల దర్గా కు తరలిన ట్రాక్టర్ అసోసియేషన్

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామ సమ్మక్క సారక్క ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గొల్లపల్లి సత్తె పిరిల దర్గా కు ట్రాక్టర్ల తో ర్యాలీ నిర్వహించారు. సత్తె పిరిల దర్గా వద్ద కందూరు చేసి ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బాగుండాలని, పాడి, పంటలు బాగా పండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని దర్గా లో మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారక్క ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎనగందు లకొండయ్య, ఉపాధ్యక్షులు కురుమ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి విఠల్ రెడ్డి, సభ్యులు ఎల్లయ్య, కొత్త , మల్లయ్య, ఎర్ర బాబు, అనిల్, ట్రాక్టర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రైతుల ధాన్యం కొనుగోలులో వేగవంతం చేయాలి

**బీజేపీ ఆధ్వర్యంలో రైతుల ధర్నా**

**తహసీల్దార్ హామీతో విరమణ**

**బీర్‌పూర్, ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని రైతుల వద్ద కొనుగోలులో ప్రభుత్వం మరియు అధికారుల నిరక్ష్య వైఖరిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ బీర్‌పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం తుంగూరు గ్రామంలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నాయకులు, రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే, నెలల తరబడి సేకరించకుండా కాలయాపన చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం, టోకెన్ల జారీలో జాప్యం, మరియు తేమ శాతం పేరుతో రైతులను కొర్రీలు పెట్టి ఇబ్బందులకు గురిచేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఆందోళన ఉధృతం కావడంతో మండల తహసీల్దార్ ఘటనా స్థలానికి చేరుకొని నాయకులతో చర్చలు జరిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన ట్రాక్టర్లు, లారీల ద్వారా వెంటనే మిల్లులకు తరలిస్తామని హామీ ఇచ్చారు. తహసీల్దార్ సానుకూల స్పందనతో రైతులు, బీజేపీ నాయకులు తమ ధర్నాను విరమించారు. ప్రభుత్వం ఇకనైనా మొద్దునిద్ర వీడాలని, రైతులు పండించిన ప్రతి గింజను వెంటనే కొనుగోలు చేసి న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, జిల్లా కార్యదర్శి పాత రమేష్, కోమాన్‌పల్లి సర్పంచ్ సీపతి రమేష్, నాయకులు నారపాక అశోక్, కొండ మల్లేష్, ఉయ్యాల స్వామి, బండారి రవి, మెండు శ్రీనివాస్, సామల గంగాధర్, జైశెట్టి శ్రీనివాస్, అప్పల జలంధర్, ఆడెపు రమేష్, ఉమేష్ రెడ్డి, రఘు రెడ్డి, సంగ శ్రీనివాస్, మేడిశెట్టి మల్లయ్య, బండారి శేఖర్ మరియు మండలంలోని వివిధ గ్రామాల రైతులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# హమాలీల కొరత తరుగు దోపిడీ.. రైతులకు తప్పని తిప్పలు

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామ రైతులు ధాన్యం విక్రయించడానికి వచ్చి వారాలు గడుస్తున్నా, కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు వర్షం మరోవైపు అధికారుల అలసత్వం, ప్రజాప్రతినిధుల పట్టింపులేనితనం తమ పాలిట శాపంగా మారిందని వారు వాపోతున్నారు. ఐకేపీ కేంద్రాల్లో సరిపడా హమాలీలు లేకపోవడంతో లోడింగ్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. ఇదే అదనుగా భావిస్తున్న కొందరు నిర్వాహకులు, చీమ హమాలీల కొరతను సాకుగా చూపుతూ తరుగు పేరుతో తూకంలో అధికంగా ధాన్యం తీసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అకాల వర్షాలు కురిస్తే తాము ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటిపాలు అవుతుందని రైతులు వణికిపోతున్నారు. దీనికి తోడు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీడ, తాగునీరు వంటి కనీస వసతులు కల్పించడంలో నిర్వాహకులు పూర్తిగా విఫలమయ్యారు. నెలల తరబడి రోజులుగా ఇక్కడే పడికాపులు కాస్తున్న అధికారులు వస్తారు, చూస్తారు కానీ కొనుగోళ్లు మాత్రం మొదలు పెట్టడం లేదని అటు హమాలీలు లేక, ఇటు తూకం తరుగుతో తమకు అన్యాయం జరుగుతోందని వర్షం పడితే మా గతేంటి అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా యంత్రాంగం స్పందించి, జాబితాపూర్ కొనుగోలు కేంద్రానికి అదనపు హమాలీలను పంపాలని, తూకంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, ధాన్యం సేకరణ పూర్తి చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు.

# భక్తుల భాగస్వామ్యంతో హనుమాన్ ఆలయ ముంగిట సిమెంట్ ఫ్లోరింగ్

**- గ్రామాభివృద్ధిలో భాగస్వాములవుతున్న దాతలు**

**- 2 లక్షల విరాళాల సేకరణ..**

**బీర్ పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ పరిసరాలు సరికొత్త రూపును సంతరించుకున్నాయి. గ్రామస్తులు, భక్తులు మరియు దాతల ఆర్థిక సహకారంతో ఆలయ ప్రాంగణంలో సుమారు రూ. 2 లక్షల వ్యయంతో చేపట్టిన సిమెంట్ ఫ్లోరింగ్ పనులు పూర్తయ్యాయి. గ్రామ పాలక వర్గం పర్యవేక్షణలో ఈ అభివృద్ధి పనులను దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు హనుమాన్ భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిధులు సమకూర్చడం విశేషం. గ్రామంలోని పవిత్ర స్థలాలను కాపాడుకోవడంతో పాటు, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఈ ఫ్లోరింగ్ పనులను పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వంతోనే కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో మరింత వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. హనుమాన్ గుడి పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా అక్షరాభ్యాసం అన్నప్రాసన



**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు గురువారం రోజున నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వేసవి సెలవుల సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తుగా 25 రోజులకు సరిపడా రేషన్ అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది పిల్లల ఎత్తు, బరువులను నమోదు చేసి, వారి ఎదుగుదలపై తల్లులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. కేంద్రంలో ఏడు నెలలు నిండిన ఒక చిన్నారికి అన్నప్రాసన వేడుకను శాస్త్రోక్తంగా నిర్వహించగా, మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి వారిని విద్యాభ్యాసంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్, ఉప సర్పంచ్ అగునూరి గంగరాజం పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐసిడిఎస్ ఏ.సి.డి.పి.ఓ రాజశ్రీ, సూపర్వైజర్ లావణ్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సంకోజి పద్మారాణి, జమున, శైలజతో పాటు పెద్ద సంఖ్యలో గర్భిణీలు, బాలింతలు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## క్రీడలకు ప్రోత్సాహం

**ఘనంగా వాలీబాల్ కోర్టును ప్రారంభించిన పునుగోటి రంగారావు**

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలంలోని గోపాలరావుపేట ఉన్నత పాఠశాలలో క్రీడాభివృద్ధికి సరికొత్త బాటలు పడ్డాయి. ఉపాధ్యాయులు, గ్రామ యువకుల సామాజిక స్పృహ, ఉమ్మడి సహకారంతో పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వాలీబాల్, షటిల్ కోర్టులను గురువారం ఘనంగా ప్రారంభించారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులకు, స్థానిక యువతకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కోర్టులను తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో తిప్పన్నపేట సర్పంచ్ దావ తిరుపతి, మల్యాల మాజీ ఎంపీపీ ఎం. రాంలింగారెడ్డి, ప్రముఖ పాత్రికేయులు పునుగోటి రంగారావు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడా ప్రాంగణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అద్భుతమైన క్రీడా ప్రతిభ దాగి ఉంటుందని, వారికి సరైన వేదికలు కల్పిస్తే జాతీయ స్థాయిలో రాణిస్తారని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయులు, యువత భాగస్వామ్యం కావడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, మాజీ వైస్ ఎంపీపీ గంగం మహేష్, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు అత్తినేని భారతి, వార్డు సభ్యుడు లైసెట్టి నాగరాజుతో పాటు రెడ్డి, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లలో వేగం పెంచాలి

**జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లు సమన్వయం తో కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత అన్నారు. వరి ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని వెనువెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లర్ల యాజమాన్యాలు వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో అలసత్వం వహించకుండా మిల్లులకు వచ్చిన 24 గంటల లోపు అన్లోడ్ చేసుకోవాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారువరి ధాన్యం అన్లోడింగ్ లో జాప్యం వహించినందుకు జిల్లాలోని ధనలక్ష్మి, పరమేశ్వర రైస్ మిల్లులను సంజాయిషీ కోరినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత తెలిపారు.

## బాలపెల్లిలో విషాదం

**అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పంట**



**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ బాలపెల్లి గ్రామ శివారులో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో ఓ కౌలు రైతుకు భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. జక్కుల బాల్‌రాజ్ అనే రైతు తనకున్న కొద్దిపాటి జీవనాధారం కోసం రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని మొక్కజొన్న సాగు చేశారు. పంట చేతికి వచ్చే తరుణంలో ప్రమాదవశాత్తు గురువారం మధ్యాహ్నం సమయంలో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో పంట పొలం అగ్ని కీలల్లో చిక్కుకుంది. మంటలను గమనించిన పొరుగు రైతులు, స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ మంటల ఉధృతి ఎక్కువగా ఉండటంతో దాదాపు రెండు ఎకరాల్లోని మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైపోయింది. ఈ ప్రమాదంలో సుమారు 2.50 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు కన్నీరుమున్నీరవుతున్నాడు. అప్పులు తెచ్చి సాగు చేసిన పంట ఇలా కళ్లముందే బూడిద కావడంతో ఏం చేయాలో తెలియని స్థితిలో ఆ కుటుంబం కొట్టుమిట్టాడుతోంది. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

## ఉపాధిహామీ పని వద్ద పేరెంట్స్ టీచర్స్ మీటింగ్...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో గురువారం ప్రొ :జయ శంకర్ బడి బాట కార్యక్రమం సర్పంచ్ కనకం లక్ష్మీ మ్మ, ప్రదానోపాధ్యాయులు చీటి లక్ష్మణ్ రావు, ఏ ఏ పీ సీ చైర్మన్,ఆధ్వర్యం లో లక్ష్మి మ్మదేవి పల్లి, నేదునూర్ గ్రామాల్లో బడి బాట ర్యాలీ తీసి ఉపాధి హామీ పని చేసే ప్రదేశంలో టీచర్స్ పేరెంట్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ మ్మ మాట్లాడుతూ



ప్రభుత్వ పాఠశాలల ల్లో నాణ్య మైన విద్యా అందిస్తారని, తమ పిల్లల ను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు కోరారు.ప్రధానోపాధ్యాయులు చీటి లక్ష్మణ్ రావుఆట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం ఎడ్యుకేషన్ కిట్లు అందిస్తుందని ఈ సౌకర్యాలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ లు లక్ష్మీ మ్మ, చంద్రారెడ్డి,ఏ ఏ పీ సీ చైర్మన్ మంగ రవి, ఉపాధ్యాయులు జాఖీర్ హుస్సేన్, శంకర్,ఘనీ,విజయలక్ష్మి మ్మ, శ్వేత,మంజు శ్రీ, శ్రీనివాస్, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## తిమ్మాపూర్ ఏ పీ యం గా మట్టెల సంపత్..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**



జిల్లాలో పరిపాలన సాలభ్యం రిత్యా డిఆర్డిఒ, డిఆర్డిఏ తిమ్మాపూర్ ఏపీఎం కె వాణిశ్రీ చొప్పదండికి బదిలీ పై వెళ్లగా చొప్పదండి ఏపీఎం మట్టెల సంపత్ ను తిమ్మాపూర్ కు ఈ నెల11న బదిలీ చేయగా గురువారం తిమ్మాపూర్ ఏపీఎం గా మట్టెల సంపత్ బాధ్యతలు స్వీకరించారు

## సెంట్రల్ ఫిలిం, సెన్సార్ బోర్డు మెంబర్ రాపాక ప్రవీణ్

**మానకొండూర్, ప్రభాత వార్త :**



మానకొండూర్ మండలం లక్ష్మీ మ్మపూర్ గ్రామా ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్ ను సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ గా నియమిస్తున్నట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ రీజినల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్ గౌలికర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లడుతూ..తన నియామకానికి సహకరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పార్లమెంటు సభ్యులు బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈనుగోండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, గుర్రాల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డికి కృతజ్ఞతలు గురువారం తెలిపారు.

## ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన ఏసిపి మాధవిని సన్మానించిన పోలీసు అధికారులు...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**


ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో హుజురాబాద్ ఏసీపీ మాధవి పాల్గొని టేబుల్ టెన్నిస్ విభాగంలో ప్రతిభ కనబరిచి ఒక సిల్వర్ మెడల్,రెండు బ్రాంజ్ మెడల్‌ను సాధించారు.ఈ సందర్భంగా హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు ఏసీపీ మాధవి ని సత్కరించి అభినందనలు తెలిపారు. ఏసీపీ సాధించిన ఈ విజయాలు పోలీస్ విభాగానికి గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా హుజురాబాద్ సబ్ డివిజన్ కు కారణమని ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయనీ అన్నారు.ఇలాంటి విజయాలు సాధిస్తూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుతూ పోలీస్ అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## మానకొండూర్ మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి..

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మానకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ద్యావ శ్రీనివాసరెడ్డి ని నియమిస్తున్నట్లు పీసీసీ డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం గురువారం నియామక పత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మానకొండూర్ మండల పరదిలోని జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన ద్యావ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో యువజన నేతగా, నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ కొనసాగుతూ పార్టీ పలోపేతం కోసం చేస్తున్న సేవలను గుర్తించి టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. తమ నియామకానికి సహకరించిన పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, టి పి సి సి ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా నాయకులకు, మండల నాయకులకు శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి విద్య. ఎంపీడీవో వివి వరలక్ష్మి

**మానకొండూర్, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మంచి విద్యతోపాటు క్రమశిక్షణ లభిస్తుందని మానకొండూర్ ఎంపీడీవో వివి వరలక్ష్మి మ్మ అన్నారు. మండలం పరది లోని వెల్ది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పలన విద్య వారోత్సవాల భాగంగా జయశంకర్ బడిబాట



కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మానకొండూరు ఎంపీడీవో వివి వరలక్ష్మి మ్మ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా నోట్ బుక్స్, దుస్తులు,షూ, మధ్యాహ్న భోజనం, మంచి విద్య ను అందించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రవేట్ పాఠశాలలకు పంపించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నామని గుర్తించారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, మండల విద్యాధికారి, గ్రామ హై స్కూల్ హెచ్ఎం రాపల్లి శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ రుద్రవరం కనక లక్ష్మి మ్మ, కోసనం మమత, గ్రామ పంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, వార్డు సభ్యుడు గడమల రేవన్, హెచ్ఎం సృజల, అంగన్వాడీ టీచర్లు , వైద్య సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## పోలంపల్లి లో బడి బాట...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

ప్రజా పాలన విద్యా వారోత్సవాల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి వంగ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఉత్తమ హాజరు శాతం కలిగిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుంటి లావణ్య, గ్రామ కార్యదర్శి సాయిరాం, వార్డు సభ్యులు, మంథని రాజమణి, పోలు నీరజ, వి ఎల్లేష్, ఉపాధ్యాయులు టి యాదాదేవి, కే సతీష్ కుమార్, ఎండి కలిషా అలీ, బిల్లా కరుణాకర్ రెడ్డి, ఈ రత్నమణి, పిట్టల తిరుపతి, రౌతు రవికుమార్,, జూనియర్ అసిస్టెంట్ శీలం విజ్ఞాన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రమాదేవి, భూలక్ష్మి మ్మ అంగన్వాడి టీచర్లు పోతుల రేణుక, దొబ్బల రాజేశ్వరి, కారోబార్ పప్పు శ్రీనివాస్, యాస రాజు, పడాల స్వరూప, మమత, ఎస్ నాగమణి, డి తిరుమల, కే కవిత, డి జయమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# కరీంనగర్ వార్త



## ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీపై విచారణ చేపట్టాలి

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త :**

కరీంనగర్ పట్టణంలో విచ్చలవిడిగా పెరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రుల వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ చొప్పదండి ఎమ్మెల్యే,కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం,జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసినట్లు ఒక ప్రకటనలో గురువారం పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చి రోగులను దోచుకుంటున్న ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కరీంనగర్‌లో అనుభవం లేకుండా,కనీస ప్రమాణాలు పాటించకుండా అనేక ప్రైవేట్ ఆసుపత్రులు నడుస్తున్నాయని ఆరోపించారు.చాలా ఆసుపత్రుల్లో లిఫ్టులు, వీల్‌చైర్లు, సరిపడా బెడ్లు వంటి అత్యవసర సౌకర్యాలు కూడా లేవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పారిశుద్ధం పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితుల్లో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆరోగ్య శాఖ అధికారులు ఆసుపత్రుల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజల భయాన్ని ఆసరాగా చేసుకుని వైద్యాన్ని వ్యాపారంగా మార్చడం దురదృష్టకరమన్నారు. కార్పొరేట్ వైద్య రంగం పేరుతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు.జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.




## లిఫ్ట్ ఘటన నేపథ్యంలో హాస్పిటల్ కి షోకాజ్ నోటీసు

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:**

కరీంనగర్‌లోని వన్ ప్రైవేట్ ఆస్పత్రిలో జరిగిన లిఫ్ట్ ప్రమాద ఘటనపై కలెక్టర్ స్పందించారు. ఆస్పత్రిని సందర్శించిన వైద్యశాఖ అధికారులు ఘటనకు దారి తీసిన పరిస్థితులను పరిశీలించారు. లిఫ్ట్ నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, అత్యవసర సదుపాయాలు, నిర్వహణ రికార్డులపై ఆరా తీశారు. ది క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్-2010లోని సెక్షన్-12 ప్రకారం గురువారం జిల్లా వైద్యాధికారి కరీంనగర్‌లోని వన్ ప్రైవేటు ఆస్పత్రి యాజమాన్యానికి షోకాస్ నోటీసు జారీ చేశారు. పోలీస్ ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు సైతం ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించారు.ప్రైవేట్ ఆస్పత్రుల్లో భద్రత ప్రమాణాల పర్యవేక్షణకు పోలీస్, ఫైర్, రెవెన్యూ, మున్సిపల్, వైద్యశాఖ అధికారులతో సంయుక్త కమిటీని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కమిటీ జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసి భద్రతా ప్రమాణాల అమలును పరిశీలించనుందనీ తెలిపారు.

## కేంద్ర మంత్రిని రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారు..

### బిజెపి నాయకుల ఆగ్రహం..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

రాజకీయంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను ఎదుకోలేక తప్పుడు ప్రచారం చేస్తూ పోస్టర్ అంటించడం అవివేకమని బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోస్టర్లను గురువారం చించేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న న్యాయస్థానంలో బండి భగీరథ



హాజరైనప్పటికి అతను హాజరుకాలేదని భగీరథతో పాటు బండి సంజయ్ ఫోటోతో వాల్ పోస్టర్ పెట్టడం తీవ్రంగా తప్పుపట్టారు. ఇలాంటి పని చేస్తే సహించేది లేదని జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో పట్టణంలో తిరుగుతూ అన్నీ చించేయడం చేయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు ఆకుల రాజేందర్, బిజెపి సీనియర్ నాయకులు దొంతర వీణ రమేష్ యాదవ్, సంపెల్లి సంపత్ రావు, కైలాసకోటి గణేష్, ఆవుల తిరుపతి, శ్రీపతి అఖిల్, అడవుల శ్రీధర్, రాయబారం సురేష్, పంజాల అనిల్, ఉడుగుల మహేందర్ , సుంకర్ యాదయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీల్లో విద్యార్థులకు ప్రవేశల పోస్టర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మెన్

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐ, ఏటీసిలో విద్యార్థుల ప్రవేశాలు పోస్టర్ ను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఐటీఐలతో పాటు ప్రభుత్వ ఏటీసీల్లో అర్హులకు ప్రవేశాలు కల్పిస్తున్నట్లు కరీంనగర్ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ కె.అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపగా, కరీంనగర్ లోని ప్రభుత్వ



ఐటీఐలో ఎలక్ట్రిషియన్, కంప్యూటల్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, డ్రెస్ మేకింగ్, వెల్డర్, మెకానిక్, ఆటో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఐవోటీ టెక్నిషియన్ స్మార్ట్ అగ్రి కల్చర్, వర్చువల్ ఎనాలసిస్ అండ్ డిజైనర్,మెకానిక్ ఎలక్ట్రిక్ వెహి కల్, అడ్వాన్స్డ్ సీఎస్సీ టెక్నీషి యన్, మ్యానుఫాక్చరింగ్ ప్రాసెసింగ్ ఆటోమేషన్ కంట్రోల్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్లో, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ ప్రవే శాలు కల్పిస్తున్నారని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్లైన్లో https:///iti.telangana.gov.in ద్వారా రూ.100 చెల్లించి దరఖాస్తు లను వచ్చే నెల 8వ తేదీలోపు చేసుకోవాలని పదోవ తరగతిలో ఉత్తీర్ణులైన వారు ఆన్లైన్ చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఫిరోజ్ లతో పాటు పలువురు పాల్గొనారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మున్సిపల్ చైర్మన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయిన జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీకి చెందిన నాయినేనీ లక్ష్మీ ్మ, 16వ వార్డుకు చెందిన మల్లెపు స్వప్న లకు గురువారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఫిరోజ్, కుతాడి తిరుపతి, చందా రాజు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రవేశాలకు ఆన్ లైన్ లో దరఖాస్తులు ప్రారంభం.

.ఇల్లందుకుంట, ప్రభాతవార్త :

హుజూరాబాద్ నియోజవర్గం ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి మోడల్ స్కూల్లో ఈ విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆంగ్లమాధ్యమం లో ప్రవేశాలకు ఈనెల 13వ తేదీ నుండి 25వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డి.అయిలయ్య గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ, ఏసీఈ గ్రూపులు కలవని, ప్రతి గ్రూపులో 40 సీట్ల చొప్పున ఖాళీలు ఉంటాయన్నారు. బాలికలకు హాస్టల్ వసతి కలదని,కళాశాలలో చేరిన విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు ఉచితంగా లభిస్తాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు http :// tgms. telangana .gov.in/tgmsద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎలాంటి దరఖాస్తు ఫీజు లేదని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థుల జాబితా ఈనెల 26న కళాశాలలో అందుబాటులో ఉంటుందన్నారు.

## కమలాపూర్ మోడల్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కమలాపూర్: ప్రభాత వార్త.

హనుమకొండ జిల్లా కమలాపూర్లోని తెలంగాణ మోడల్ స్కూల్ !! జూనియర్ కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది.!!ఆసక్తి గల విద్యార్థులు మే 13 నుండి 25 వరకు tgms.telangana.gov.in వెబ్సైట్లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. ఎస్ఎస్సి మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. ఎంపిక జాబితా మే 27న ప్రదర్శిస్తారు. మే 28 నుండి 30 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్, అడ్మిషన్లు ఉంటాయి.ఇక్కడ విద్యార్థినులకు ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్య, 100 మందికి ఉచిత హాస్టల్, ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్స్, ఈఏపిసెట్,నీట్, కోచింగ్, ఫిజిక్స్ వల్లా, ఖాన్ అకాడమీ యాక్సెస్, వృత్తి విద్యా కోర్సులు, స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి.!!ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి.అనిత తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలో గురువారం జరిగిన పలు



వివాహ, నిశ్చితార్థం వేడుకలకు హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్,జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మడిపల్లి మాజీ సర్పంచ్ మూగల పరుశరాములు, ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్,వార్డు సభ్యులు పసరగొండ శ్రీనివాస్, గంగారపు ప్రదీప్, బొనగాని సురేష్,ఆంజనేయులు,కౌన్సిలర్ పొనగంటి రాము,కొలుగూరి సురేష్ పాతకాల రమేష్,జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఎండి సలీం పాషా మృతి తీవ్ర విషాదానికి గురిచేసింది.....

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణ సీనియర్ నాయకుడు ఎండీ సలీం పాషా మృతి వార్త తీవ్ర విషాదానికి గురిచేసిందని హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన జమ్మికుంట సివిల్ హాస్పిటల్‌కు వెళ్లి వారి పార్తివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఈ కష్ట సమయంలో నా వ్యక్తిగతంగా అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఎండీ సలీం పాషా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షి ంచారు.



హుజూరాబాద్ వార్త

## మండలములోని ఇసుక రీచ్ ల ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్.

వీణవంక,ప్రభాత వార్త:

వీణవంక మండలము లో నీ పోతిరెడ్డి పల్లి,కోర్కల్,కొండపాక గ్రామాల పరిధిలోని ఇసుక రీచ్ ల ను గురువారం భూగర్భ,గనుల అధికారులు పి.వెంకట్ రెడ్డి,హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్,మండల తహసిల్దార్ డి .రాజమల్లులతో కలిపి అడిషనల్ కలెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ) పరిశీలించారు.ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఈ రీచ్ ల నుండి ట్రాక్టర్ల ద్వారా మన ఇసుక ...మన వాహనం ద్వారా హుజురాబాద్ ప్రాంత ప్రజల గృహనిర్మాల కోసం సరపరా చేసేందుకు పరిశీలించినట్లు వీణవంక తహశీల్దార్ తెలిపారు.



## కె సి ఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బిజెపి నేతలు.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ తో కూడిన వాల్ పోస్ట రు లు గురువారం ఉదయం వెలిశాయి.పోస్టర్లు వేలసిన సమాచారమందుకొన్న మండల బిజెపి నేతలు గోడల పై ఉన్న భగీరథ పోస్టర్లను తొలగించి,దీనికి నిరసనగా కె సి ఆర్ దిష్టి బొమ్మ ను బస్ స్టాండ్ లో దగ్ధం చేశారు.సమాచారమందుకొన్న పోలీసులు బిజెపి నేతలను అదుపులోకి తీసుకొని విచారించి వదిలి పెట్టినట్లు ఎ ఎస్ ఐ వెంకట్ రెడ్డి తెలిపారు

## జమ్మికుంట మార్కెట్ యార్డుకు మక్కల రాకపై తాత్కాలిక నిలిపివేత... ..

### రైతులు సహకరించాలి.....

### మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మార్కెట్ యార్డుకు మక్కల రాకపై తాత్కాల్నికగా నిలిపి వేస్తున్నట్లు రైతులు సహకరించాలని మార్కెట్ చైర్ పర్సన్ అల్లూరి స్వప్న సదానందం రైతులను కోరారు.జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు అత్యంత కీలక ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డులో భారీ స్థాయిలో మక్కల నిల్వలు పేరుకుపోవడంతో యార్డు పూర్తిగా నిండిపోయిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యగా మే 15, 2026 శుక్రవారం నుండి తదుపరి ప్రకటన వెలువడే వరకు మక్కలను మార్కెట్ యార్డుకు తీసుకురావద్దని మార్కెట్ కమిటీ స్పష్టం చేసింది.గత కొన్ని రోజులుగా పరిసర గ్రామాల నుంచి వేలాది క్వింటాళ్ల మక్కలు జమ్మికుంట మార్కెట్ యార్డుకు తరలివస్తుండటంతో నిల్వ స్థలం కొరత ఏర్పడింది. దీంతో యార్డులో ట్రాక్టర్లు, లారీలు భారీగా నిలిచిపోవడంతో పాటు రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు తెలిపారు. సరుకు తూకం, నిల్వ, వేలంపాటల ప్రక్రియ ఆలస్యమవుతున్న నేపథ్యంలో పరిస్థితిని నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.మార్కెట్ యార్డులో ఇప్పటికే నిల్వ ఉన్న మక్కలను త్వరితగతిన క్లియరెన్స్ చేసి, కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం మళ్లీ మక్కల రాకపై కొత్త తేదీ ప్రకటిస్తామని అధికారులు తెలిపారు. అప్పటి వరకు రైతులు తమ పంటను గ్రామాల వద్దనే భద్రపరుచుకోవాలని సూచించారు.రైతులు ఎలాంటి అపోహలకు గురికాకుండా అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మాలని మార్కెట్ కమిటీ కోరింది. అనుమతి లేకుండా మక్కలను యార్డుకు తీసుకువస్తే అనవసర ఇబ్బందులు, రవాణా ఖర్చులు, వేచి ఉండే పరిస తులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రైతుల సహకారం మార్కెట్ నిర్వహణలో ఎంతో కీలకమని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన వెంటనే మళ్లీ కొనుగోళ్లు ప్రారంభిస్తామని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మక్కల రైతులు ఈ ప్రకటనను గమనించి మార్కెట్ కమిటీకి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



# ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలి

**ఆర్జీ1లో ఉత్పాదకత పెంపుపై సమీక్ష**

**అధికారులకు దిశానిర్దేశం చేసిన జీఎం లలిత్ కుమార్**

**గోదావరిఖని, ప్రభాత వార్త:** సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్జీ1 జీఎం లలిత్ కుమార్ అధికారులకు సూచించారు. మల్టీ డిపార్ట్‌మెంటల్ టీమ్ (ఎండీటీ) ఆధ్వర్యంలో గురువారం రామగుండం ఏరియా1 జీఎం కార్యాలయ సెమినార్ హాల్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హెచ్ఈఎంఎం, యూజీఎంఎం యంత్రాల పని గంటలను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే మార్గాలపై అధికారులు దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఉత్పత్తిలో ఎదురయ్యే ఆటంకాలను ముందస్తుగా గుర్తించి పరిష్కరించాలన్నారు.ఈ



సందర్భంగా నిర్వహించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో ఉత్పత్తి లక్ష్యాలు, యంత్రాల పనితీరు, ఉత్పాదకత వ్యయం, విభాగాల మధ్య సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.మే 18 నుంచి గనుల వారీగా కార్మికులతో అవగాహన సమావేశాలు నిర్వహించి ఉత్పత్తి లక్ష్యాలపై చైతన్యం కల్పించనున్నట్లు జీఎం తెలిపారు.సమావేశంలో ఎస్వో టు జీఎం కె. చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రామమోహన్‌రావు, ఏజెంట్లు, పర్సనల్, ఫైనాన్స్, ఐఈడీ, క్వాలిటీ కంట్రోల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే ఎంపీ వంశీక్రిష్ణ అబద్ధపు ప్రచారాలు

**బీజేపీపై బురదజల్లడం మానుకోవాలని ఎంపీకి హితవు**

**భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పు కిరణ్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



రాజకీయ లబ్ది కోసమే పెద్దపల్లి ఎంపీ వంశీక్రిష్ణ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పు కిరణ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంపై పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వంశీక్రిష్ణ ఉద్దేశ్యపూర్వకంగానే అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని, బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకే నిధులు కేటాయిస్తోందని ఎంపీ అబద్దాలు ప్రచారం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోదీ నిజాయితీగా నిధులు కేటాయిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి, ఆర్వోబీల నిర్మాణానికి, పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం తగిన ప్రోత్సాహకాలు అందిస్తోందని వివరించారు. ఇటీవల ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన విషయం, అలాగే రామగుండం ఆరఎఫ్సీఎల్ పునఃప్రారంభం సందర్భంగా 5250కోట్లు ఇచ్చిన సంగతిని ఎంపీ ఎలా మరిచిపోయారని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంపీకి తగిన గుర్తింపు లేదని, ప్రోటోకాల్ విషయంలో జరుగుతున్న అవమానాల నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకే జిల్లా కలెక్టరును టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపై అబద్ధాలు ప్రచారం చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజల నుండి ప్రతిఘటన తప్పదని ఉప్పు కిరణ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షులు పోగుల రాజు, పట్టణ కార్యదర్శి కుశనపల్లి మధుకరణ్ బాగావత్, పట్టణ అధ్యక్షులు కుక్క అంజి, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు సిందే శివసాయి, హర్ష, మహేష్, హరీష్, గదాసి సతీష్ పాల్గొన్నారు.

# వ్యవసాయ అవసరాలకే చెరువు మట్టిని వినియోగించాలి



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువులలోని సారవంతమైన చెరువు మట్టిని తమ వ్యవసాయ భూములకు తరలించేందుకు ఆసక్తి గల రైతులు రేపటి నుంచి సంబంధిత తహసీల్దార్ కార్యాల యంలో దరఖాస్తు చేసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నీరు లేని చెరువుల నుంచి చెరువు మట్టిని వ్యవసాయ భూములకు తరలించుకోవడానికి అనుమతులు మంజూరు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులో రైతు వివరాలు, భూమి విస్తీర్ణం, పీపీబీ వివరాలు, రవాణా వాహనం వివరాలు, వాహన నంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. సంబంధిత తహసీల్దార్ దరఖాస్తులను పరిశీలించి అనుమతులు జారీ చేస్తారని, అనంతరం రైతులు చెరువుల నుంచి చెరువు మట్టిని తరలించుకోవచ్చని కలెక్టర్ వివరించారు. రైతులకు ఈ సారవంతమైన చెరువు మట్టిని పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ చెరువు మట్టిని కేవలం వ్యవసాయ అవసరాలకే వినియోగించాలని స్పష్టం చేశారు. చెరువు మట్టిని ఇతర అవసరాలకు మళ్లించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధించి, కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెద్దాపూర్ లో ఘనంగా బడిబాట

**పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి**

**జూలపల్లి,ప్రభాతవార్త:**జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పలు వీధులు తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని,ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని,



ప్రైవేటు పాఠశాలలో పిల్లలను చేర్పించి తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు కె. రాగమయి,జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల రాజన్న, ఉపాధ్యాయులు,వార్డు సభ్యులు పెసరు లచయ్య,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఊషన్నపల్లిలో ఘనంగా బడిబాట

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**ప్రభుత్వ పాఠశాల లో పిల్లలకు నిర్మాణాత్మకంగా, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, అది ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యమవుతుందని ఊషన్నపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. గురువారం ఆయన ఊషన్నపల్లి గ్రామ వీధుల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను, సౌకర్యాలను తెలియజేసే ఫ్లెక్సీ బ్యానర్ తో గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రగతికి సోపానాలు,



ప్రభుత్వ పాఠశాలల్లో చదువు పిల్లల జీవితాల్లో నింపును వెలుగుఖి అంటూ గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గంగారం హైస్కూల్ టీచర్ జి. రవి, ప్రీ ప్రైమరీ పాఠశాల టీచర్, ఆయాలు శ్రీవాణి, స్రవంతి, విద్యార్థినీ, విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మొట్లపల్లి సర్పంచ్ తుల మనోహర్ రావు అన్నారు.గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు భాగంగా గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాడవాడల తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలోనే క్వాలిఫై టీచర్స్ ఉన్నారని ప్రైవేటు పాఠశాలలో పిల్లలను చేర్పించి తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొమ్మల సుమలత సదయ్య, పంచాయతీ కార్యదర్శి మహేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, పులి శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు గాదర్ల శారద మొండయ్య, బెజ్జాల మానస రవి, పోగుల రమేష్, రాందేని రాజేశం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారు.

## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన హర్కర వేణుగోపాల్ రావు

**ఎన్టీపీసీ, ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ మరియు ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు గురువారం లోక్ భవన్‌లో తెలంగాణ గౌరవ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పరిపాలన, ప్రజా సంబంధాలు, ప్రోటోకాల్‌కు సంబం ధించిన పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం. అనంతరం గవర్నర్‌కు హర్కర వేణుగోపాల్ రావు శుభాకాంక్షలు తెలిపారు

## ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



మండలంలోని నీరుకుల్లా గ్రామ సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ జన్మదిన వేడుకలను గ్రామ ప్రజలు, పాలకవర్గ సభ్యులు ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని మానేటి రంగనాయక స్వామి దేవాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేసే నాయకత్వం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ ఎప్పుడూ ముందుంటారని, గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభ్యున్నతికి పాటుపడుతున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అల్లిపూర్ గ్రామ సర్పంచ్ కోదాటి సాయికిరణ్, నీరుకుల్లా ఉపసర్పంచ్ సతీష్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనుగోళ్ళు వేగవంతం చేస్తాం

**వారం రోజుల్లో ధాన్యం అంతా లిఫ్ట్ చేస్తాం**

**జిల్లా కలెక్టర్ తో కలిసి కొనుగోలు సెంటర్లను పరిశీలించిన ఎమ్మెల్యే**

**రైతులు సంయమనం పాటించాలి**

**42 తోనే కొనుగోలు చేస్తాం**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి,ప్రభాతవార్త:

కొనుగోలు సెంటర్లకు ఒకేసారి పెద్ద మొత్తంలో రైతులు ధాన్యాన్ని తీసుకురావడంతో తాము చేసే ప్రయత్నం చిత్తశుద్ధితో చేస్తున్నామని, రేపటినుండి కొనుగోలను వేగవంతం చేయడంతో పాటు, వారం రోజుల్లో కొనుగోలను పూర్తి చేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం రాత్రి చొప్పదండి మార్కెట్ యార్డులో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తో కలిసి ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు సెంటర్ అధికారులతో పాటు లారీ ఓనర్లతో, మిల్లర్లతో మాట్లాడారు. గురువారం ఒక్కరోజే చొప్పదండి మార్కెట్ యార్డులో ఏడు లారీ లలో లోడ్లను తరలించటం జరిగిందని, రేపటినుండి మరింత వేగవంతం చేస్తామని వారు పేర్కొన్నారు. 42 తోనే కొనుగోలు చేపట్టడం జరుగుతుందని, అంతకంటే ఎక్కువ రైతులు పెట్టవద్దని కోరారు. మేము చెప్పినా కానీ 42 కంటే రైతులు ఎక్కువ పెడితే దానికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. కొనుగోళ్ల వేగవంతం పై జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో రైతుల సమక్షంలోనే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చర్చించారు. చొప్పదండి మార్కెట్ యార్డులో ధాన్యం పేరుకుపోవడంతో పాటు ఇటు ఖాళీ కాకుండానే రైతులు వెంటవెంటనే ధాన్యాన్ని తీసుకువచ్చి పోస్తుండడంతో కొనుగోళ్ల పరిస్థితి ఇబ్బందికరంగా మారుతుంది. గన్ని సంచుల కొరత ఎందుకు ఉందని అధికారులను ఆరా తీశారు. గన్ని సంచుల కొరత ఉండకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, కొరత లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరీ మహేష్, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మునగాల రాజేందర్, కౌన్సిలర్ గుర్రం సుజిత్ రెడ్డి, నాయకులు పురం రాజేశం, ముద్దం తిరుపతి, శ్యాంసుందర్, నిజానపురం చందు, వల్లాల కృష్ణ హరి, రాపల్లి ఐలయ్య, మహేశుని మల్లేశం ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతి విజయవంతం

**కృతజ్ఞతలు తెలిపిన ఆలయ ఈవో అంజనా రెడ్డి**

మల్యాల/ ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలను ఘనంగా, విజయవంతంగా నిర్వహించడం జరిగిందని కొండగట్టు ఆలయ ఈవో ఎస్, అంజనారెడ్డి తెలిపారు, జయంతోత్సవాలలో సమన్వయంతో విధులు నిర్వహించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కృషి చేసిన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పోలీసు, పంచాయతీ, వైద్య, సిబ్బందితోపాటు ఆలయ సాంప్రదాయాల మేరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన అర్చకులు, ముఖ్యంగా ఉత్సవాల విజయవంతానికి ప్రత్యేక దృష్టి సారించి, అన్ని శాఖలతో సమన్వయ పరిచి ఉత్సవాలను ఘనంగా నిర్వహణకు కృషి చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లకు ఈ సందర్భంగా ఆలయ ఈవో అంజనా రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

## నేడు తక్కల్లపల్లి లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల/ ప్రభాత వార్త

మల్యాల మండలంలోని తక్కలపల్లి వ్యవసాయ ఫీడర్ నందు విద్యుత్తు లైనులకు చెట్ల కొమ్మలు అంతరాయం లేకుండా తొలగించేందుకుగాను చేపడుతున్న మరమ్మతు పనుల మూలంగా ఈనెల 15 శుక్రవారం ఉదయం 8:30 నుండి 11:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని మల్యాల విద్యుత్ ఏఈ దూస దయానంద్ తెలిపారు, దీనివలన తక్కలపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని తక్కలపల్లి గ్రామ వ్యవసాయ ,గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతున్నందున వినియోగదారుల సహకరించాలని ఆయన కోరారు,

## గన్ని బ్యాగుల కొరతను నిరసిస్తూ రైతుల ధర్నా.. రాస్తారోకో

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి లోని ఫ్యాక్స్ సెంటర్లో 20 రోజుల నుండిగన్ని బ్యాగుల కొరతతో ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవుతున్నాయని రైతులు గురువారం రోడ్డుపై బైఠాయించిధర్నానిర్వహించారు. రైతులు గన్ని బ్యాగులు అడుగుతే లేవంటూనే ఆటోలలో ఇతర ప్రాంతాలకు పంపిస్తుండడంతో రైతులు ఆగ్రహం తో ఆటోలోని గన్ని బ్యాగులను రోడ్డుపై పరిచి వాటిపై కూర్చుని ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. బ్యాగుల కొరత కారణంగా ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొచ్చినా కొనుగోలు చేయడం లేదని, వర్షం వస్తే మమ్మల్ని ఆదుకునే వారు ఎవరని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాలకు రావాల్సిన గన్ని బ్యాగులను అధికారులు ఇతర ప్రాంతాలకు, వ్యాపారులకు మళ్లిస్తున్నారని రైతులు ఆరోపించారు. తక్షణమే తగినన్ని గన్ని బ్యాగులు సరఫరా చేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా కారణంగా రహదారిపై భారీ వాహనాలు, లారీలు నిలిచిపోయాయి. ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.పోలీసులు, అధికారులు ధర్నా ప్రాంతానికి చేరుకొని రైతులతో మాట్లాడి రైతుల సమస్యను పరిష్కరించి తక్షణమే గన్ని బ్యాగులు అందిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి ఆదాయం రూ, 1కోటి 74 లక్షలు

**గత ఏడాది కంటే 24 లక్షలు అదనంగా రాబడి**

మల్యాల /ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఈనెల 10 నుండి 12 వరకు జరిగిన పెద్ద హనుమాన్ జయంతోత్సవాల సందర్భంగా ఆలయానికి రూ,1 కోటి 74 లక్షల18,905 ఆదాయం సమకూరినట్లు గురువారం కొండగట్టు ఆలయ ఈవో అంజనా రెడ్డి తెలిపారు, ఇందులో లడ్డు, ప్రసాదాల అమ్మకం ద్వారా రూ,99,79,525, పులిహోర, ప్రసాదముల అమ్మకం పై రూ,15,41,380 భక్తుల దీక్షల విరమణ టికెట్ల ద్వారా రూ, 32,66,600, భక్తుల కేశఖండనం టికెట్ల ద్వారా రూ,8,37,200 , శీఘ్రదర్శనం టికెట్ల ద్వారా రూ,17,94,200మొత్తం రూ,1,74,18,905 ఆదాయం వచ్చిందని ఈవో అంజనా రెడ్డి వివరించారు, ఇది గత ఏడాది పెద్ద హనుమాన్ జయంతి కి వచ్చిన ఆదాయం కంటే సుమారు 24 లక్షల ఆదాయం అదనంగా సమకూరినట్లు ఆయన తెలిపారు,

# చొప్పదండి వార్త



## బడిబాట ర్యాలీ నిర్వహించిన ప్రభుత్వ పాఠశాల

చొప్పదండి,ప్రభాతవార్త:



బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామం లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్లూరి లక్షి ్మ, ఉప సర్పంచ్ జక్కుల అనిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష ్మణ్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజమోళి, శ్రీకాంత్, అనిత, కిషన్, జయరాజ్, సి ఆర్పి అశోక్, పంచాయతీ సెక్రటరీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎ పి ఎం సంపత్ బదిలీ

**నూతన ఎపిఎంగా వాణిశ్రీ**

చొప్పదండి,ప్రభాతవార్త:



టిసెర్ప్‌డిఆర్‌డిఎ ఎ పి ఎం మట్టెల సంపత్ తిమ్మాపూర్ కు బదిలీ కాగా, జిల్లా పరిపాలన సౌలభ్యం రీత్యా డి ఆర్ డి ఒ డి ఆర్ డి ఎ తిమ్మాపూర్ ఎ పి ఎం కె శ్రీవాణి చొప్పదండి కి బదిలీ చేశారు. గత ఏడాది చొప్పదండి కి బదిలీ పై వచ్చిన ఎ పి ఎం సంపత్ 10నెలలు చొప్పదండి మండలం కు సేవ లు అందించారు. గురువారం చొప్పదండి ఎ పి ఎం గా వాణిశ్రీ బాధ్యతలు స్వీకరించారు.

## వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ

రామడుగు, ప్రభాతవార్త :

మండలం లోని దేశరాజుపల్లి గ్రామంలోని అవుదరిపల్లి లో కరీంనగర్ ఎంపీ నిధుల నుండి 4లక్షల 40వేల రూపాయల తో మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు కాగా, ప్లాంట్ నిర్మాణం కొరకు గురువారం నాడు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమ లో గ్రామ సర్పంచ్ ఎల్కపెల్లి దేవమ్మలచ్చయ్య , మాజీ సర్పంచ్ కోల రమేష్, బిజెపి నాయకులు ప్రభాకర్,బీజేపీ జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, ఉపసర్పంచ్ ఎం.డి హైదర్ గ్రామ కార్యదర్శి సంతోష్ వార్డ్ సభ్యులు చింతల స్వప్నతిరుపతి, అంబటి లక్షి ్మహనుమండ్లు, జిల్లెల సురేష్, అక్కరాజు గంగయ్య, నిమ్మనవేణి సురేష్, అమిరిశెట్టి సుధాకర్, పెగడ శ్రీనివాస్, అవుదరి నర్సయ్య, అవుదరి పెద్ద హనుమండ్లు, గాండ్ల తిరుపతి, అవుదరి ఆదిరెడ్డి, మింగన హనుమండ్లు, అవుదరి బాలయ్య, ఉప్పు నారాయణ , గాండ్ల లక్ష ్మణ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో ఇంటర్ ప్రవేశాలకై దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి,ప్రభాతవార్త:

తెలంగాణ మోడల్ స్కూల్ లో జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కొరకు చొప్పదండి మండలం లో ని రుక్మాపూర్ మోడల్ స్కూల్ లో ఇంటర్ మొదటి సంవత్సరం కు 2026!!27 కు గాను దరఖాస్తు లను ఎం పి సి, బై పి సి, ఎ సి ఇ కోర్సుల కోసం దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ తెలిపారు. ఆన్ లైన్లో ఈ నెల 13 నుండి 25 వరకు అందుబాటు లో ఉంటుందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితా మే 27న నోటీస్ బోర్డ్ పై ఉంటుంది అని తెలిపారు. ధృవ పత్రాల ధృవీకరణ, ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయడం మే 28 నుంచి మే 30 వరకు జరుగుతుందని తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు

### కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి
### ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే సూచించారు.గురువారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, రైస్ మిల్లును జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా



చూడాలని సూచించారు. అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలు అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయ మాటలు చెప్పే దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఆయన వెంట సి.ఐ రవీందర్, ఎస్.ఐ ప్రశాంత్ రెడ్డి,సిబ్బంది ఉన్నారు.

## సన్నాల సాగుపై రైతులకు అవగాహన

**రుద్రంగి ప్రభాత వార్త :**

రుద్రంగి మండలం మానాల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, సిరిసిల్ల వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలోవ్యవసాయ అధికారులు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా సన్నాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాశాస్త్రవేత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు సన్న రకం వడ్లను సాగు చేసి లాభాలు పొందాలన్నారు. సన్న రకాల్లో ఆర్ఎన్ఆర్15048, కేఎన్ఎమ్1638 వంటిరకాలు సాగు చేయాలన్నారు. పంటల సాగులో యూరియా వాడకాన్ని తగ్గించాలన్నారు. నేల సారాన్ని పెంపొందించేందుకు జనుము, జీలుగు, పిల్లి



పెసర వంటి పచ్చిరొట్టెలను సాగు చేయాలన్నారు. రసాయన ఎరువులు, పురుగుల మందులను విచక్షణ రహితంగా వాడరాదన్నారు. దీంతో నేల, నీరు కలుషితమై దుష్పరిణామాలు సంభవిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర శంకర్‌గౌడ్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు మనీష్, శివసాయిలతో పాటు రైతులుపాల్గొన్నారు.

## భీమన్న ఆలయ 44 రోజుల హుండీ ఆదాయం రూ.2,00,17,810

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 44 రోజుల హుండీ ఆదాయం రూ.2,00, 17,810వచ్చిందని ఈవో రమా దేవి తెలిపారు. గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. నగదు రూపంలో రూ.2,00,17,810 వచిచందని, మిశ్రమ బంగారం 175 గ్రాములు, మిశ్రమ వెండి 12 కిలోల 200 గ్రాములు వచ్చినట్లు వివరించారు. ఈ హుండీ లెక్కింపులో కరీంనగర్ ఏసీ ఆఫీస్ రాజమౌళి,సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీఉ సిబ్బంది, రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి

### మండల విద్యాధికారి రామకృష్ణ

**రుద్రంగి ప్రభాత వార్త :**

బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని రుద్రంగి మండల విద్యాధికారి రామకృష్ణ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగాగురువారం రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, గిరిజనతండాల్లో ప్రభుత్వ పాఠశాలల పరిధిలో ఉపాధ్యాయులతో కలిసి మండల విద్యాధికారిరామకృష్ణ గ్రామాల్లో ప్రచార ర్యాలీలు నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంవిద్యావంతులైన, మంచి అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యార్థులకు భోదన అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా సర్కారుబడుల్లోనే పిల్లలను చేర్పించాలని విద్యార్థుల ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, యూనిఫాం,మధ్యాహ్న భోజనం, డిజిటల్ బోధన వంటి సౌకర్యాలను వివరించడం జరిగిందన్నారు. విద్యార్థులను విధిగా పాఠశాలకు పంపే విధంగా కృషి చేయాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యలు త్వరగతిన పూర్తి చేయాలి

### ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్



**రుద్రంగి ప్రభాతవార్త:** ఎన్పీడీసీఎల్ వినియోగదారులకు ఎలాంటి సమస్యలు ఉన్న త్వరగతిన పూర్తి చేయాలని ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్ అన్నారు.గురువారం రుద్రంగి మండలంలోని ఎన్పీడీసీఎల్ సెక్షన్ ఆఫీస్లను ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయమాట్లాడుతూ గ్రామాల్లో గృహ, వ్యవసాయ కనెక్షన్ల సమస్యలను త్వరగతిన పరిష్కరించాలన్నారు. బిపిఎల్ నూతన సర్వీసుల మంజూరు వివరాలుతెలుసుకోవడం జరిగిందన్నారు. రుద్రంగిలోని గంగమ్మ గుడికి నూతనంగా వేసిన లైన్లను పరిశీలించి, 33/11 కేవీ సబ్ స్టేషన్ లో 5ఎంవీఏ పీటీఆర్ నుండి8 ఎంవీఏ పీటీఆర్ కు లోడ్ మెరుగుపరుచడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఎన్పీడీసీఎల్ సిబ్బందికి పలు సూచనలు చేశామన్నారు. ఈకార్యక్రమంలో వేములవాడ ఏడీఈ గంగాధర్, ఎన్పీడీసీఎల్ సిబ్బంది ఉన్నారు.

## కూలీలు ఎండ తీవ్రత జాగ్రత్తలు తీసుకోవాలి

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



పనిచేసే ప్రదేశాల్లో ఉపాధి కూలీలు ఎండ తీవ్రతకు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపసర్పంచ్ తిక్కల నవీన్ సూచించారు. గురువారం కోనరావుపేట మండలం బాబుసాయిపేట గ్రామంలో ఉపాధి కూలీలకు మురడి రమేష్ యాదవ్ సౌజన్యంతో కూలీలకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఉపాధి కూలీలు ఉదయం పూటనే పనులు చేయాలని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంఫీల్డ్ అసిస్టెంట్ నందియా నాయక్, కూలీలు ఉన్నారు.

# వేములవాడ వార్త

## ధాన్యం తరలింపులో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

### -తహసిల్దార్ భూపతి

**చందుర్తి / ప్రభాత వార్త:**



రైతుల పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లుకు తరలించేందుకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు చందుర్తి తాహసిల్దార్ లగిశెట్టి భూపతి తెలిపారు, రైతుల ధాన్యాన్ని రైస్ మిల్లుకు తరలించేందుకు లారీల కొరత ఉండటంతో ట్రాక్టర్లను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలిస్తున్నారు, చందుర్తి మండలంలో ఆశీరెడ్డిపల్లి, రామన్నపేట, ఎన్గల్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాహసిల్దార్ భూపతి గురువారం సందర్శించారు, రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు, అప్పటికప్పుడు ట్రాక్టర్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించారు, ఐకెపి సిబ్బందిని సమన్వయం చేసి వీలైనంత తొందరగా ధాన్యాన్ని తరలించాలన్నారు, ట్రాక్టర్ యజమానులు ధాన్యాన్ని తరలించేందుకు సహకరించాలన్నారు, రైతులకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే అధికారులను సంప్రదించాలన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, ఐకెపి సిబ్బంది, సెంటర్ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## మూడపల్లిలో వాహనాల తనిఖీ

**చందుర్తి / ప్రభాతవార్త:**



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం చందుర్తి ఎస్ఐ జిల్లేల రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా వాహనాల కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అలాగే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**ప్రభాతవార్త కోనరావుపేట:**

కోనరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కొలకాని నాగరాజు తల్లి కొలకాని బుధవ్వ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ..బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ ్మనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియ జేశారు.వారి వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సర్పంచులు కుం టెల్లి నాగరాజు, బొజ్జ మల్లేశం , సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు,సీనియర్ నాయకులు, శివ తేజ చంద్రయ్య గౌడ్, భూమా రెడ్డి,రత్నాకర్ రెడ్డి యాస రాజం బోయిని రాకేష్ వెంకటేష్ శ్రీనివాస్ రాజు , భూమయ్య వినయ్ సుమన్, అన్వేష్ తదితరులు ఉన్నారు.



# ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్న ప్రభుత్వ కళాశాలలు

**మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్**

**మంథని ప్రభాతవార్త:**

ప్రైవేట్ కళాశాలలకు దీటుగా మంథని ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థులు ఫలితాలు సాధించి జిల్లాకే ఆదర్శంగా నిలిచారని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని బాలికల కళాశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల అభివృద్ధికి రాష్ట్ర ఐ టీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇప్పటికే నిధులు కేటాయించారని, మంత్రి సహాయ సహకారాలతో కళాశాలను మరింతగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఇంత అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్న ఈ కళాశాల విద్యార్థిని ప్రభుత్వ



కళాశాలలో జిల్లాలో మొదటి స్థానం సాధించడం అభినందనీయమన్నారులక్షలాది రూపాయలు వెచ్చించి కార్పోరేట్ కళాశాలలో చదివే బదులు అదే స్థాయిలో విద్యనందిస్తున్న ప్రభుత్వ సంస్థను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అత్యుత్తమ పలితాలు సాధించిన విద్యార్థినిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ ముస్కుల సహెందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ బాలోజీ, అధ్యాపకులు రావుల తిరుమల్, శశాంక్ , శ్రీదేవి, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, సబిత, మోనిక, సిబ్బంది బియ్యబాని, అనసూయ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**డిసిసి కార్యదర్శి బుచ్చయ్య పటేల్**

**రామగిరి ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని డిసీసీ కార్యదర్శి బుచ్చయ్య పటేల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రిదుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలో డి ఎం ఎఫ్ టి నిధులతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం ఒక కోటి మూడు లక్షల రూపాయలతో చేపట్టిన ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను గురువారం కొబ్బరికాయ కొట్టి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం కోసం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ఎంతో అవసరమని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కాంగ్రెస్



పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని విద్యతోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్ పాఠశాల హెచ్ఎం రామక్రిష్ణ , పంచాయతీరాజ్ డి ఈ అప్పలనాయుడు, ఏఈ వరలక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్, వార్డు సభ్యులు బావు స్వరూప కత్తెరసాల, కన్నూరి రాకేష్, చంద్రశేఖర్, కన్నూరి శ్రావణ్, ఏఎంసి డైరెక్టర్ ఆరెల్లి శ్రీనివాస్ గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారం అవసరం

**మంథని రూరల్ ప్రభాతవార్త :**




కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథని ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ హోజా అన్నారు. గురువారం కళాశాలలో నిర్వహించిన"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" విద్యా వారోత్సవాల నాలుగవ రోజు కార్యక్రమంలో భాగంగా పేరెంట్‌టీచర్ పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలల బలోపేతానికి ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటోందని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు చొరవతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని బీ.కాం. బీఎఫ్ఎస్ఐ వంటి ఏఈడీపీ కోర్సులను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. ఈ కోర్సుల్లో చేరి చదువు పూర్తి చేసిన విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు.కళాశాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, కోర్సుల వివరాలను తెలియజేస్తూ విద్యార్థుల సంఖ్య పెంపులో పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల మండలి అధ్యక్షుడు కొండల మారుతి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి విద్యార్థుల అడ్మిషన్ల పెంపు కోసం అవసరమైన సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం సమావేశానికి హాజరైన పూర్వ విద్యార్థుల మండలి అధ్యక్షుడు కొండల మారుతి, విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించారు.అడ్మిషన్ల పెంపు కార్యక్రమంలో భాగంగా నాగారం గ్రామపంచాయతీని సందర్శించిన కళాశాల బృందం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి బొగె వికాస్‌లతో సమావేశమై కళాశాల కోర్సులు, సదుపాయాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ పరశయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కర్నాటి కృష్ణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆడెపు లక్ష్మీ ్మనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సతీష్, ముకుందం, శేఖర్, కృష్ణ, శ్రీధరాచార్యులు, రాజు, సురేష్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికులకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు వహించాలి

**సర్పంచ్ మెంగని సమత తిరుపతి**


**హరిపురంలో ఓ.ఆర్.ఎస్ పంపిణీ**

**ముత్తారం, ప్రభాతవార్త: కార్మికులకు** వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు వహించాలని సర్పంచ్ మెంగని సమత తిరుపతి అన్నారు. గురువారం ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో హమాలీ వర్కర్లకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండుతున్న ఎండల దృష్ట్యా కార్మికులు పని చేసే సమయంలో



అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండటానికి తరచుగా నీరు, ఓ.ఆర్.ఎస్ ద్రావణం తీసుకోవాలని పేర్కొన్నారు. కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం, పంచాయతీ ఎల్లప్పుడూ శ్రద్ధ వహిస్తుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ అడ్డూరి మోహన్, ఏ.ఎన్.ఎం కళావతి, ఆశ వర్కర్ జ్యోత్స్న, కార్మికులు పాల్గొన్నారు.

# మంథని వార్త



# లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం**

**-మచ్చుపేటలో నూతన డిటిఆర్ ప్రారంభం**

**ముత్తారం, ప్రభాతవార్త:**



లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం అన్నారు. గురువారం ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని 1 వ వార్డులో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన సింగిల్ ఫేస్ డిటిఆర్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో వార్డులో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యను అధిగమించేందుకు ఈ డిటిఆర్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజల మౌలిక వసతుల కల్పనలో ఎక్కడా రాజీ పడకుండా పనులు ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్, వార్డు సభ్యులు కోమల్ల సంధ్య తిరుపతి, కలవేనా దేవరాజు, మాజీ సర్పంచ్ మేడగొని సతీష్, బొడ్డు రవి, బక్కతట్ల రామ్మూర్తి, పంజాల తిరుపతి, ముతే లచ్చన్న, పిట్టల కుమార్, గుర్రలా రాయమల్లు, కలవేనా మొండి, శ్రీరారపు రాజయ్య, ముతే లింగయ్య, రాజయ్య, కంచు సది, ఏఈ రాజేందర్, లైన్ మెన్ అమీర్ ఆలీ, కార్యదర్శి లక్ష్మణ్ బాబు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీలో కర్ర స్థంబాలు తొలగించండి

**ఏఈ కి వినతి పత్రం అందించిన సర్పంచ్ ప్రతిమ**



**రామగిరి ప్రభాతవార్త:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని సంజీవనగర్ ప్రాంతంలో నిరుపేదలైన దళిత కాలనీ లో కర్ర స్తంభాలు తొలగించి విద్యుత్ స్తంభాలు బిగించాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు కోరారు. ఈ మేరకు గురువారం రత్నాపూర్ సబ్ స్టేషన్ లోని రామగిరి విద్యుత్ ఏ.ఈ కోరండ్ల మహేందర్ రెడ్డి కి సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు వినతి పత్రం అందచేశారు. పలువురు గుడిసెలు, రేకుల షెడ్లు, చిన్న గృహాలు, ఇందిరమ్మ గృహాలు నిర్మించుకున్నారు. ఈ కాలనీలో సుమారు 10 గృహాలకు పైగా ఉన్నాయి. వీరికి వీధి దీపాలు లేకపోవడం, మీటర్లకు కనెక్షన్లు లేవు. దీంతో కర్ర స్థంబాలు వేసుకొని వైర్లు కట్టుకున్నారు. ఈ వైర్లు గాలిదుమారం వచ్చినప్పుడు తెగిపోతున్నాయి. ఈ వైర్లు దళితులైన తూర్పాటి ఐలయ్య, తూర్పాటి శోభన్, తూర్పాటి రమేష్, తూర్పాటి సమ్మయ్య, తూర్పాటి శంకర్, తూర్పాటి కిష్టయ్య, తూర్పాటి క్రిష్ణ, బాపురావు, పురణం భవాని, పెద్దచెర్ల లక్ష్మణ్, పురణం భవానీచిన్న, గంధం రమేష్, హన్మంత్ శాపంగా మారనుంది. కావున తమరు దయచేసి ఈ ప్రాంతాన్ని పరిశీలించి త్వరత గతినా కర్ర స్థంబాలను తొలగించి సిమెంట్ స్థంబాలు వేసి లైన్ వేయగలరనీ ఆమె వినతి పత్రంలో కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు.

# అభివృద్ధి పనులకు త్వరగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మంథని ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ పరిధిలో మంజూరు అయిన వివిధ అభివృద్ధి పనులకు అధికారులు టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం మంథని మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల పనితీరు పైన సమీక్షించారు.పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి పనులు



ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో లేని ఇబ్బందులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వస్తున్నాయి

**-మాజీ మంత్రి కొప్పుల**

పెగడపల్లి, ప్రభాతవార్త:

వడ్ల కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో లేని ఇబ్బందులు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు వస్తున్నాయని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. పెగడపల్లి మండలం కీచులాటపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సందర్శించారు. మాజీ మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ పొలాల్లో ధాన్యం కుప్పల తెప్పలుగా పోసి ఉండటం, వర్షాల భయంతో రైతులు అరచేతుల్లో ప్రాణం పెట్టుకుని వేచి చూస్తున్నారని, లారీలు రావటం లేదన్నారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో బస్తాకు తప్ప తాలుపేరుతో కటింగ్ చేసి రైతులను మోసం చేస్తున్నారన్నారు. ధాన్యం కల్లాల్లో పోసినా నెల రోజులు అవుతున్నా, ప్రభుత్వానికి పట్టింపు లేదని విమర్శించారు. మొక్కజొన్నలు, మక్కలు వర్షాల్లో తడిసిపోతున్నాయన్నారు. బిఆర్ఎస్




ప్రభుత్వంలో నీళ్ళు, వ్యవసాయ విద్యుత్, పంట పెట్టుబడి, ఎరువులు సకాలంలో అందించామన్నారు. కాంగ్రెస్ వచ్చాక పథకాలు అమలు చేయడం లేదని ఆరోపణ చేశారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లోకమల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, ఆయా గ్రామాల సర్పంచ్లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం పోలీసులకు నోటీసులు

**సమాచార కమీషన్ ముందు హాజరు కావాలని ఆదేశాలు**

బుగ్గారం ప్రభాతవార్త:




జగిత్యాల జిల్లా బుగ్గారం మండల పోలీస్ అధికారులకు తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ నుండి నోటీసులు జారీ అయ్యాయి. ఈ నెల 16 శనివారం నాడు జగిత్యాలలోని జిల్లా కలెక్టరేట్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జరుగు విచారణకు సమాచార కమీషన్ ముందు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు. గతంలో ప్రముఖ ఆర్టీఐ కార్యకర్త, సీనియర్ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి రెండు వేర్వేరు దరఖాస్తుల ద్వారా పోలీస్ అధికారులను సమాచారం కోరారు. బుగ్గారం, ధర్మపురి సర్కిల్ పోలీస్ అధికారులు సమాచారం ఇవ్వడంలో విఫలం అయ్యారనే ఆరోపణలతో చుక్క గంగారెడ్డి తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ను ఆశ్రయించారు. ఆయన ద్వారా దాఖలైన రెండు వేర్వేరు అప్పీల్ ల కేసులకు ఈ నోటీసులు జారీ చేశారు. వాటికి సంబంధించిన పూర్తి సమాచారం ప్రతులతో సహా హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ అట్టి నోటీసుల్లో పోలీస్ అధికారులను ఆదేశించారు .

## నృసింహాలయంలో అదిలాబాద్ జిల్లా న్యాయమూర్తి పూజలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ ్మ నరసింహస్వామి దేవాల యాన్ని ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ ఎస్టీ సెషన్స్ న్యాయ మూర్తి బి. శశికుమార్ గురువారంకు టుంబ సభ్యులతో కలిసి దర్శించు కున్నారు. ఆలయం వరకు వారు చేరుకోగా అర్చకులు, అధికారులు వారిని ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి శేష వస్త్రాన్ని అందించారు. అనంతరం ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని పంపిణీ చేసి, ఘనంగా సన్మానించారు.

## ఐతుపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఐతుపల్లి గ్రామంలో గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సంజీవరెడ్డి మాట్లాడుతూ మన ఊరి బడిలో మన పిల్లలను చదివిపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య నైపుణ్యం గల ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందన్నారు. ప్రతి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చదివించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్. గోలి సంజీవరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మ్యాకల మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, సురేందర్ రెడ్డి , ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కోనాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చొప్పరి మనోజ్ (22), ముదిరాజ్ కులస్తుడు, అనారోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి చొప్పరి రాజవ్వ తెలిపిన వివరాల ప్రకారం, మనోజ్ గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో పాటు కుటుంబ ఆర్థిక సమస్యలతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఈ క్రమంలో గురువారం ఉదయం సుమారు 9 గంటల నుండి 10 గంటల మధ్య కోనాపూర్ గ్రామ శివారులోని చెట్టుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై మృతుడి తల్లి కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రాపల్లి గంగన్న

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాపల్లి గంగన్నను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గురువారం రాత్రి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా క్రియాశీలకంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన గంగన్నకు మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నాయకత్వ లక్షణాలు కనబరిచిన గంగన్నకు ఈ పదవి రావడం పట్ల కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాపల్లి గంగన్న మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా నియమించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా అధ్యక్షులు నందయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. రాపల్లి గంగన్న నియామకంపై మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతు కుటుంబానికి అండగా మంత్రి అడ్లూరి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మక్కల కొనుగోలు కేంద్రం వద్ద ఇటీవల జరిగిన టిప్పర్ ప్రమాదంలో గాయపడిన అగ్గిమల్లకు చెందిన రైతు గుడ్ల రాజయ్య కుటుంబానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అండగా నిలిచారు. ప్రమాదంలో గాయపడిన రైతు రాజయ్య ప్రస్తుతం కరీంనగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంత్రి బుధవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో రాజయ్య వైద్య చికిత్స కోసం రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. రైతు కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన రైతుకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. మంత్రి చేసిన సహాయానికి రాజయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అగ్గిమల్ల సర్పంచ్ కంకణాల వసంత లక్ష్మణ్, రంగదాముని పల్లి సర్పంచ్ జెల్ల అఖిల అనిల్, గొల్లపల్లి ఉపసర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి, సట్ట ఎల్లయ్య, రైతులు బత్తిని రాజలింగు, కంకణాల వెంకన్న, సట్ట సంతోష్, రాచర్ల కిష్టయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**దాసరి తిరుపతి గౌడ్**

గొల్లపల్లి, ప్రభాతవార్త:



వికలాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చిల్వాకోడూర్ గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్ అన్నారు. గురువారం చిల్వాకోడూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సికినీకాంతం రవి, కాన్పెల్లి రాజయ్యలకు బ్యాటరీ సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. వారి అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాల ద్వారా బ్యాటరీ సైకిళ్లు అందిస్తున్నామని తెలిపారు. మంత్రి సహకారంతో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమ అవసరాలను గుర్తించి బ్యాటరీ సైకిళ్లు అందజేయడం పట్ల మంత్రి కి, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దీటి మహేష్, పంచాయతీ కార్యదర్శి రవిరాజు, వార్డు సభ్యులు కంపెల్లి మనీషా శ్రీకాంత్, తోట్ల సంధ్యారాణి సురేష్, కూన స్వప్న రాజేందర్, తాండ్ర స్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండి బుజ్జన్న, గౌడ సంఘం అధ్యక్షుడు తాండ్ర చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ మహబూబ్, గంధం పరంధాములు, గడ్డి రాజయ్య, తోట్ల సతీష్, కొండవేణి రమేష్, నిజాముద్దీన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు మరింత కృషి

▸రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

▸పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు మరింత కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను గురువారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. సీపీ మాట్లాడుతూ.... రోడ్ సేఫ్టీ నిబంధనలు, హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ధరించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే నష్టాలపై వాహనదారులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే హాట్‌స్పాట్ ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రమాదాలకు గల కారణాలను అధ్యయనం చేయాలని తెలిపారు. ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకొని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతిరోజూ ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రజల్లో చైతన్యం పెంపొందిస్తూ, వాహనదారులు అప్రమత్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం రోజున జిల్లా కలెక్టరేట్ నుండి మండల తహసీల్దార్ల, ఎస్హెచ్ఓ లు, ఎంపిడివోలు, ఏపిఎం లు, ప్యాక్స్ సీఈవో సీఓ లతో గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పురోగతి, ధాన్యం నిల్వలు, రవాణా, హమాలీలు, గన్నీ బ్యాగుల సరఫరా తదితర అంశాలపై అధికారులను సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్న ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, నీడ, టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం లిఫ్టింగ్ ప్రక్రియను వేగవంతం చేసి గోదాములకు వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యాలు సమన్వయంతో పని చేసి కొనుగోళ్ల విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో చెరువులకు మహార్దశ

-చెరువుల మరమ్మత్తుతో పెరుగనున్న భూగర్భ జలాలు

-ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

చెరువుల మరమ్మతతో తాగు, సాగు నీటికి ఎలాంటి సమస్య లేకపోవడంతో పాటు భూగర్భ జలాల పెరుగుతాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణం 4వ వార్డులో 3 కోట్ల 14 లక్షలతో మోతే చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తం గా 50 చెరువులకు నిధులు మంజూరుజగిత్యాల ముప్పరవు చెరువు మోతే చెరువు కు నిధులు మంజూరు అయ్యాయి. ప్రజలు లే అవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి..బఫర్ జోన్ లలో నిర్మాణాలు చేపట్టవద్దు....జగిత్యాల కు మరో హైడ్రా రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు ప్రజలు అందరి పై ఉంది. నేడు ముప్పారవు చెరువు పూర్తి గా కలుషితం అయింది. మన కళ్ళకు సాక్ష్యం. చెరువు బాగుంటే ఊరు బాగుంటుంది...కాంగ్రెస్ ప్రభుత్వం లో చెరువులు కలుషితం కాకుండా పక్కనుండి డ్రైనేజీ లు నిర్మిస్తాం..చెరువు సుందరీకరణ ,కంచె ఏర్పాటుకు నిధులు వినియోగిస్తాం..రాష్ట్రంలో ఎక్కడాలేని విదంగా 4500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాం. అసాధ్యాన్ని సుసాధ్యం చేశాం. 230 కోట్ల తో ఆసుపత్రి నిర్మాణం తో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి. ప్రజల సహకారం తో పట్టణం అభివృద్ధి సాధ్యం అవుతుంది. జగిత్యాల జిల్లా కేంద్రం త్వరిత గతిన విస్తరిస్తుంది చుట్టూ పక్కల గ్రామాల శివారు ప్రాంతాలను కలిపి విస్తరణ చేయటం జరిగింది ముఖ్యమంత్రి గారు మంజూరు చేసిన 62 కోట్ల తో జగిత్యాల పట్టణం మరింత అభివృద్ధి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కమిషనర్ సత్య ప్రణవ్, ఎ ఎం సి చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం గోలి శ్రీనివాస్ స్తానిక కౌన్సిలర్ లు క్యాదసు నవీన్ వేముల శ్రీనివాస్, చీటి లక్ష్మీ నారాయణ సర్పంచ్ సంగేపు మహేష్ కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ టి పి సి సి సెక్రటరీ బండ శంకర్ డి ఇ లు వరుణ్ ఆనంద్ ఎ ఈ అనిల్ పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్ అడువల లక్ష్మణ్ క్యాదసు నాగయ్య జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్ మాజీ సర్పంచ్ సురేందర్ రావు రాజేశ్వర్ రెడ్డి మాజీ ఏం పి టి సి రాజశేఖర్ రెడ్డికౌన్సిలర్లు, నాయకులు, మహిళలు యువత మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జనగణన కోసం వీహెచ్ పోరాటం అభినందనీయం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** బీసీ సంక్షేమ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులై ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావును తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ డా. జనక్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి వి. హనుమంతరావు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ముఖ్యంగా బీసీల జనగణన సాధన కోసం ఆయన నిరంతరం చేస్తున్న పోరాటం, సామాజిక న్యాయం కోసం కొనసాగిస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. బీసీల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు వి. హనుమంతరావు మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంతర్జాతీయ వేదికపై సింగరేణి సత్తా

-మైన్స్ రెస్క్యూ పోటీల్లో అగ్రస్థానం

-విజేతల బృందాన్ని అభినందించిన ఆర్జీ1 జీఎం లలిత్ కుమార్

**గోదావరిఖని, ప్రభాత వార్త:**



జాంబియా దేశంలో నిర్వహించిన 14వ అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీల్లో సింగరేణి రెస్క్యూ బృందం ఘన విజయం సాధించి అంతర్జాతీయ వేదికపై తెలుగు వారి ప్రతిభను చాటిచెప్పింది. ఈ సందర్భంగా ఆర్జీ1 జీఎం లలిత్ కుమార్, జీఎం రెస్క్యూ శ్రీనివాస్ రెడ్డి విజేతల బృంద సభ్యులను అభినందించారు. గురువారం ఆర్జీ1 జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఏప్రిల్ 25 నుంచి మే 5 వరకు జాంబియాలో జరిగిన ఈ పోటీల్లో 9 దేశాలకు చెందిన 22 జట్లు పాల్గొన్నాయి. అండర్ గ్రౌండ్ రెస్క్యూ సినారియో, ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్, రెస్క్యూ స్కిల్స్, రోప్ రెస్క్యూ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఇందులో అత్యంత కీలకమైన అండర్ గ్రౌండ్ రెస్క్యూ సినారియో విభాగంలో సింగరేణి జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడం విశేషం. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో ఐదో స్థానం దక్కించుకుంది. భారతదేశం నుంచి సింగరేణి, కోల్ ఇండియా, మోయిల్ సంస్థలకు చెందిన నాలుగు జట్లు పాల్గొన్నాయి. సూపరింటెండెంట్ మైన్స్ రెస్క్యూ సర్వీసెస్ రాజేందర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రమోద్ నేతృత్వంలోని సింగరేణి బృందం అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. బృందంలో నితిన్ కుమార్, ఆర్. శ్రీకాంత్, అబాల శ్యామ్, భాను ప్రసాద్, రాకేష్ కుమార్, సాయి కృష్ణ సభ్యులుగా ఉన్నారు. అంతర్జాతీయ జడ్జిలుగా సింగరేణి అధికారులు ఎస్. భాస్కర్ రెడ్డి, ఈ. రాజేశ్వర్ వ్యవహరించడం మరో ప్రత్యేకతగా నిలిచింది. వివిధ దేశాల జట్ల ప్రదర్శనను నిష్పక్షపాతంగా అంచనా వేసి సంస్థకు మరింత గౌరవం తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఎస్‌వో టు జీఎం చంద్రశేఖర్, ఏజీఎం ఈఅండ్ఎం రామమోహన్‌రావు, డాక్టర్ రాజేశ్వర్‌రావు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బీ శాఖ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువుల్లోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ఆర్ !! బీ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిలిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,,,లి జిల్లాలో కొనసాగుతున్న రహదారులు, భవనాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల అమలులో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనులు నిర్వహించాలని తెలిపారు. టెండర్ దశలో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. టెండర్ల ఖరారులో జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగరేణి అవసరాల కోసం భూసేకరణ జరుగుతున్న కొన్ని గ్రామాల్లో అవసరం లేని రహదారి విస్తరణ పనులను ప్రోత్సహించవద్దని తెలిపారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలని సూచించారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత శాఖకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంథని గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను నిర్దేశిత 9 నెలల గడువులో పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రహదారుల మరమ్మతు పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని తెలిపారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ ఈఈ భావ్ సింగ్, సీపీఓ రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి విశేష స్పందన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా నిర్వహిస్తున్న "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమం మండల వ్యాప్తంగా గురువారం ఉత్సాహంగా కొనసాగింది. ఈ నెల 14 నుంచి జూన్ 19 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అగ్గిమల్ల జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు కలిసి ఇంటింటికి వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన పీటీఎం సమావేశంలో పాఠశాల ప్రగతి, విద్యార్థుల విద్యా ఫలితాలు, రాబోయే విద్యా సంవత్సరంలో చేపట్టనున్న కార్యక్రమాలపై చర్చించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. కళ్యాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని, ప్రతి విద్యార్థి బడిలో చేరేలా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ కంకణాల వసంత లక్ష్మణ్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సట్ట ఎల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు అల్పాహారం

బడిబాట ర్యాలీలో జిల్లా విద్యాధికారి కె. రాము

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;




వచ్చే విద్యా సంవత్సరం 2026-2027 తెలంగాణ రాష్ట్రం విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం అందించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. జగిత్యాల పట్టణంలోని స్థానిక ఓల్డ్ హై స్కూల్ లో గురువారం ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు విద్యతో పాటు ఆల్ రౌండ్ డెవలప్మెంట్ జరుగుతుందని ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో జిల్లా వ్యాప్తంగా 3000 మంది విద్యార్థులు ఎస్ ఎస్సి లో 500 పైగా మార్కులు సాధించారని , ఈ సంవత్సరం 9 వస్తువులతో కూడిన కిట్టును ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యార్థులకు అందజేయనున్నామని జిల్లాలో కొత్తగా (78) ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభిస్తున్నామని , (3) తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వేలకు వేలుగా ఫీజులు చెల్లించి ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రకళ, పి ఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి రాజేష్ గౌడ్ అమర్శించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీహరి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇటీవల ఎడమ మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని స్టార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, రాష్ట్ర తొలి కార్పొరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్‌ను మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేశం గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులను సంప్రదించి చికిత్స వివరాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని మంత్రులు

# టి జి జి డి ఎ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో నూతనంగా ఎన్నుకోబడ్డ తెలంగాణ ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ కార్యవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీచే జిల్లా జిల్లా వైద్యాధికారి డా. సుజాత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎంహెచ్ఓ డా. సుజాత, సూపరిండేంట్ డా. కృష్ణ మూర్తి, డి సి హెచ్ ఎస్ డా. రామ కృష్ణ, అకడమిక్ ప్రిన్సిపాల్ డా. సుభాష్ లతో పాటు అధ్యక్షులు డా. అమరేశ్వర్, ప్రధాన కార్యదర్శి డా. జైపాల్ రెడ్డి, ట్రెజరర్ డా. నవీన్ లతో పాటు నూతన కమిటీ, సుమారు 100 మంది వైద్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై భారత ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గురువారం జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, ఈ సమావేశంలో ఈసీఐ, ఎన్ ఇ టి ,యాప్ వినియోగంపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ ఆర్ ఓలు, ఏ ఈ ఆర్ ఓలు, బి ఎల్ ఓ లకు యాప్‌ను ఏ విధంగా ఉపయోగించాలి, వివరాలను ఎలా నమోదు చేయాలి, ఫీల్డ్ స్థాయిలో సమాచారం సేకరణ విధానం తదితర అంశాలపై రాష్ట్ర అధికారులు సమగ్ర అవగాహన కల్పించారు.

# ఎ టి సి లలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పారిశ్రామిక శిక్షణ సంస్థలు, ఏటీసీలలో 202627 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జగిత్యాల ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ ,కన్వీనర్ గంట్యాల రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై, 2026 ఆగస్టు 1 నాటికి 14 ఏళ్లు నిండిన అభ్యర్థులు ప్రవేశాలకు అర్హులని, గరిష్ట వయోపరిమితి లేదని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు హెచ్ టిటిపిఎస్://ఐటిఐ. తెలంగాణ. జిఓవి. ఇన్ వెబ్‌సైట్ ద్వారా 100 రూపాయలు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మే 25 నుండి జూన్ 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు.

# వైద్యులు సేవాభావం కలిగి ఉండాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** వైద్యులు సేవాభావం కలిగి ఉండాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 35వ వార్డులో జమాతే ఇస్లామి హింద్ వారి ఆధ్వర్యంలో ఫారన్ క్లినిక్ లో గురువారం మెడికల్ క్యాంపును ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, టి పి సి సి సెక్రెటరీ బండ శంకర్, కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ కౌన్సిలర్ లు అన్సారీ, ఆయుబ్ ఖాన్, జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షులు షోయబ్ ఉల్ హాక్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అహమ్మద్, ఫారూఖ్, నవీద్, జహీర్ అహమ్మద్, నాహీద్, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

దరియాపూర్ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ కేసరి



**ముత్తారం, ప్రభాతవార్త:** మోడల్ స్కూల్లో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని దరియాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ కేసరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు టీజీఎంఎస్‌తెలంగాణ. జీఓవీ. ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తమ కళాశాలలో ఇంగ్లీష్ మీడియంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఏసీఈ గ్రూపుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నామని, ఈ ఏడాది నుంచి ఎంఈసీ గ్రూప్ స్థానంలో ఏసీఈ అంటే అకౌంట్స్, కామర్స్, ఎకనామిక్స్ గ్రూపును కొత్తగా ప్రవేశపెట్టినట్లు వివరించారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నామని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. బాలికలకు హాస్టల్ వసతితో పాటు మంథని, ఓదేడు, గోదావరిఖని ప్రాంతాల విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కూడా ఉందని తెలిపారు. ఆన్లైన్‌లో దరఖాస్తులు ఈ నెల 13 నుండి 25 వరకు స్వీకరిస్తామని, అభ్యర్థుల మొదటి జాబితా ఈ నెల 26న విడుదల చేస్తామని వివరించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు స్కూల్‌కి వచ్చి హార్డ్ కాపీలు ఇవ్వాల్సిన అవసరం లేదని, ఏవైనా సందేహాలు ఉంటే కంప్యూటర్ ఆపరేటర్ కోటేశ్వర్‌ను 96402 34058 నెంబర్ లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

# విద్యుత్ ఘాతంతో గేదె మృతి

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం చందనాపూర్ గ్రామ శివారులో గురువారం విద్యుత్ ఘాతం తో గేదె మృతి చెందింది. మంథని మండలం దుబ్బపల్లి గ్రామానికి చెందిన మద్దూరి కుమారి సారయ్య కు చెందిన గేదె బుధవారం మేతకు వెళ్ళి ఇంటికి తిరిగి రాకపోవడంతో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. చందనాపూర్ శివారులో పంట పొలాలకు వెళ్లే విద్యుత్తు లైను తెగిపడ్డాయి. అటుగా మేతకు వెళ్లిన గేదె తెగిపడ్డ విద్యుత్ తీగలు తాకి మృతి చెందింది. దాదాపు లక్ష ఇరవై వేల రూపాయల (1,20,000) విలువ గల పాలిచ్చే గేదె మృతి చెందడంతో బాధిత పాడి రైతు కుటుంబం ఆందోళన చెందుతున్నారు. సంఘటన స్థలాన్ని లైన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, రాజానర్సు తోపాటు మాజీ కోఆప్షన్ యండి .ఇబ్రహీం, చిగురి రాంచేందర్, చిగురి రమేష్, మధురి ప్రశాంత్, గడ్డి కొమురయ్య పరిశీలించారు. ప్రభుత్వ ప్రకారంగా బాధిత పాడి రైతుకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ రజిత రామచందర్ మండల పరిషత్ మాజీ కోఆప్షన్ ఎండి ఇబ్రహీం తో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

డిసిసి కార్యదర్శి బుచ్చయ్య పటేల్

రామగిరి ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని డిసీసీ కార్యదర్శి బుచ్చయ్య పటేల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రిదుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలో డి ఎం ఎఫ్ టి నిధులతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం ఒక కోటి మూడు లక్షల రూపాయలతో చేపట్టిన ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను గురువారం కొబ్బరికాయ కొట్టి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం కోసం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ఎంతో అవసరమని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని విద్యతోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్ పాఠశాల హెచ్ఎం రామక్రిష్ణ , పంచాయతీరాజ్ డి ఈ అప్పలనాయుడు, ఏఈ వరలక్ష్మి ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్, వార్డు సభ్యులు బావు స్వరూప కత్తెరసాల, కన్నూరి రాకేష్, చంద్రశేఖర్, కన్నూరి శ్రావణ్, ఏఎంసి డైరెక్టర్ ఆరేల్లి శ్రీనివాస్ గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యతో ప్రభుత్వ పాఠశాలలకు పెరుగుతున్న ఆదర

## ప్రతిభావంతుల విద్యార్థులు, తల్లిదండ్రులకు ఘన సన్మానం

భువనగిరి రూరల్, మే 14 ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నందున విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి మండలం అనంతారం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యా వారోత్సవాల సందర్భంగా పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు వంద శాతం హాజరు నమోదు చేసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన, మౌలిక వసతులు, విద్యార్థుల సంక్షేమ చర్యల వల్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో విద్యాశాఖ సంయుక్త సంచాలకుడు పి. మదన్మోహన్ బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు అల్పాహారం అందించడంతో పాటు ఇంటర్మీడియట్ వరకు ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి కందుల సత్యనారాయణ యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమాల్లో జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

మిర్యాలగూడ మే 14 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఈనెల 24న జిల్లా బ్యాడ్మింటన్ క్రీడాకారులను ఎంపిక చేస్తున్నట్లు నల్లగొండ జిల్లా కార్యదర్శి పి నవీన్ కుమార్ తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ...అండర్ 11, అండర్ 13, అండర్ 15, అండర్ 17, అండర్ 19,మెన్ అండ్ ఉమెన్ క్రీడాకారులకు నిర్వహిస్తున్న ఈ పోటీలు మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డ్ లో గల క్లియోస్పోర్ట్స్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు వెబ్సైట్ నుండి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## చౌటుప్పల్ మండలంలో కొనసాగుతున్న విద్యా వారోత్సవాలు

చౌటుప్పల్, మే 14 ప్రభాతవార్త

విద్యా వారోత్సవాల్లో భాగంగా గురువారం దేవలమ్మనాగరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాలల బలోపేతం, విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో ఉన్నతాధికారులు ప్రత్యేకంగా చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యా ప్రమాణాల మెరుగుదల, కొత్త అడ్మిషన్లను పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకమని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఏ ఎం ఓ జానీ అఫ్గాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని, విద్యాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. మండల విద్యాధికారి గురువారావు మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె నర్సింహ రెడ్డి, గ్రామ సర్పంచ్ గౌరీ శ్రీనివాస్, ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ ప్రియాంక, ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్ సుగుణమ్మ, పంచాయతీ కార్యదర్శి పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## బండి భగీరథుని వెంటనే అరెస్టు చేయాలి

చౌటుప్పల్, మే 14 ప్రభాతవార్త:

బాలికపై లైంగిక దాడికి పాల్పడి, ఫోక్సో కేసు నిందితుడు బండి భగీరథుని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్, మండల కమిటీల ఆధ్వర్యంలో గురువారం చౌటుప్పల్ బస్టాండ్ ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ 17 ఏండ్ల బాలికను మానసికంగా, లైంగికంగా వేధిస్తున్నాడని కేసు నమోదైనప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వెనక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి తన కుమారుడి పై వచ్చిన ఆరోపణలు కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బేటి బచావో అని చెప్పే కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఏమీ మాట్లాడట్లేదు, ఫోక్సో కేసు ఉన్న నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేసి, ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితుడిని అరెస్టు చేసి



రిమాండ్ కు తరలించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, నాయకులు చీక సంజీవరెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, చీర్క అలివేలు, బోయ యాదయ్య, పొట్ట శ్రీనివాస్, ఆకుల ధర్మయ్య, కందగట్ల ఆనంద్, కొండే శ్రీశైలం, కొంతం శ్రీనివాస్ రెడ్డి, బత్తుల రామచంద్రం, బాలగోని బాలరాజు, ఫకీర్ పెంటారెడ్డి, జగ్గం అంజయ్య, పాల్గొనడం జరిగింది

## ఇందిరమ్మ గృహప్రవేశాలతో పేదల కళ సాకారం

చౌటుప్పల్, మే 14 ప్రభాతవార్త

:చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో రాపర్తి మంజుల సైదులు గౌడ్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, కౌన్సిలర్ దేప రమ్య రాజు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి సొంతింటి కళ నెరవేర్చాలని దృఢ సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్లను దశల వారీగా మంజూరు చేసి వారి కళలను నెరవేరుస్తుందన్నారు. దశల వారీగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. అనంతరం రాపర్తి సైదులు గౌడ్ మంజుల దంపతులు చైర్మన్ పావని రమేష్ గౌడ్, కౌన్సిలర్ రమ్య రాజు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో షాదీఖానా చైర్మన్ షేక్ కరీం, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు కొనం వినోద, నాయకులు దేప రాజు, పదో వార్డ్ అధ్యక్షులు పోలోజు శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు కానుగు మధు, రాపర్తి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ అభయాంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి



దేవరకొండ, మే 14, ప్రభాత వార్త

: దేవరకొండ మండలం గన్యానాయక్ తండాలో గురువారం శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్, మద్దిమడుగు ఆంజనేయస్వామి గుడి పీఠాధిపతి జయరాం గురుస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అభయాంజనేయ స్వామి అనుగ్రహం పొందలని అదేవిధంగా ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అయన తెలిపారు. భక్తులందరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్, రామావత్ తులిసీరామ్, బొడ్డుపల్లి కృష్ణ, నేనావత్ నగేష్, తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని రహీం ఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 25 వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి గంగాధర్ గురువారం తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపీసీ, బైపీసి, సీఇసీ, ఏసీఈ గ్రూపులలో 40 చొప్పున సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. 26 న దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల జాబితా, 27 న ఎంపికైన విద్యార్థుల జాబితాను ప్రదర్శిస్తామని తెలిపారు. 28 నుంచి 30 వరకు ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు

## బ్యాంకులు, ఏటీఎంల వద్ద పటిష్టమైన భద్రతా ప్రమాణాలు పాటించాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: బ్యాంకు అధికారులు, సిబ్బంది పోలీస్ అధికారులతో సమన్వయంతో పనిచేస్తే నేరాలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు గురువారం సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ బ్యాంకులు, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ప్రతి ఏటీఎం కేంద్రంలో సెక్యూరిటీ గార్డు, నాణ్యమైన సీసీ కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేయాలని తెలిపారు. దోపిడీ లేదా అనుమానాస్పద ఘటనల సమయంలో సిబ్బంది ఎలా స్పందించాలనే విషయంపై ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. . కొత్తగా లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమితులయ్యే సిబ్బంది విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకుల లోపల కానీ, పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు

## సర్పంచ్ కుమారుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలంలోని బోటి మీదిపల్లె గ్రామ సర్పంచ్ శివాణి కుమారునిపై ఇటీవల వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలతో హైదరాబాదులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని గురువారం స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. దంపతులకు ధైర్యాన్ని కల్పించారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాయకులు ఎంపీపీ గుడిసె ఐలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎలుగందుల ప్రసాద్ పాల్గొన్నారు

## సోలార్ వీధి దీపాల ఏర్పాటు



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని చిక్కుడువాని పల్లె గ్రామములో సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేశామని సర్పంచ్ చింతమడక కళ్యాణ్ గురువారం తెలిపారు. గ్రామం మొత్తములో 15 సోలార్ లైట్లను బిగించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమేష్, ఉప సర్పంచ్, పాలకవర్గం పాల్గొన్నారు

# గీసుగొండలో ప్ర ప్రథమంగా మొదలైన విద్యావిప్లవం రాష్ట్రమంతావ్యాప్తి

## సర్పంచ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల బలోపేతానికి భారీ ప్రజా ఉద్యమం





గీసుగొండ, మే 14 ప్రభాతవార్త

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గీసుగొండ గ్రామం విద్యా చైతన్యానికి కేంద్రబిందువుగా మారింది. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి గ్రామ పంచాయతీ వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి నిర్వహించిన భారీ ర్యాలీ గ్రామంలో ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇంటింటికీ వెళ్లి ప్రీ ప్రైమరీ విద్యార్థుల ఎన్రోల్మెంట్, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేరాలని ప్రోత్సహిస్తూ సాగిన ఈ కార్యక్రమం ప్రజల్లో గణనీయమైన స్పందనను పురికొల్పింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ నాయకత్వం వహించడం విశేషంగా నిలిచింది. ప్రభుత్వ బడులను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆయన చేసిన ఈ పిలుపు గ్రామంలో కొత్త విద్యా ఉద్యమానికి దారితీసింది. "మన పిల్లలను మనమే ప్రభుత్వ బడుల్లో చేర్పించి, గ్రామ స్థాయిలోనే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసుకుని పిల్లలకు నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించుకుందాం అనే ఆయన సందేశం సమావేశంలో తల్లి తండ్రుల హృదయాలను తాకింది. తదనంతరం గ్రామ పంచాయతీలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పిటిఎం) సమావేశం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ వై.వి. గణేష్ (ఐఏఎస్), రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వరంగల్ సత్యనారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, సెక్టోరియల్ అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఎమ్మార్వో ఎం.డి. రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంఈఓ ఎస్. రవీందర్ తదితరులు హాజరై ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాకర్ సభ్యుల చురుకైన భాగస్వామ్యం మండలంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సామాజిక చైతన్యాన్ని విద్యా ఉద్యమంతో మిళితం చేస్తూ వాకర్స్ అసోసియేషన్ చూపిన ఉత్సాహం ఈ కార్యక్రమానికి కొత్త శక్తిని ఊ పందించింది. ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలు పెరగడం ద్వారా విద్యా వ్యవస్థ మరింత బలపడుతుందని, ప్రతి తల్లిదండ్రి ఆర్థిక భారం కూడా తగ్గుతుందని అందువల్ల ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎంపీడీవో కృష్ణవేణి మాట్లాడుతూ మన విద్యార్థులు మన పాఠశాలల్లో చదివితేనే ప్రభుత్వ బడులు స్థిరంగా అభివృద్ధి చెందుతాయని స్పష్టం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు, బట్టలు, మధ్యాహ్న భోజనం, నోట్‌బుక్స్, విద్యార్థులకు అవసరమున్న ప్రతి ఒక వస్తువును ఒక కిట్టు రూపంలో ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉంది. అదే కాకుండా పోషకాహారం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని వివరించారు. రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గుణాత్మక విద్యను అమలు చేయడానికి ప్రభుత్వం అహర్నిశలు పాటు పడుతుందని దాని కొరకు విద్యావ్యవస్థలో ఆధునిక మార్పులు జరుగుతున్నాయని పోయిన సంవత్సరం నుండి నూతనంగా కృత్రిమ మేధాకు సంబంధించిన విజ్ఞానాన్ని పిల్లలకు అందిస్తుందని ఈ సంవత్సరం దానిపై ప్రత్యేక దృష్టిని పెట్టి దాని కొరకు ప్రభుత్వం సౌకర్యాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఎఫ్ఎల్ఎన్ ద్వారా ప్రాథమిక స్థాయిలో భాషా, గణిత నైపుణ్యాలను బలోపేతం చేయడం, ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణలు, హైస్కూల్ స్థాయిలో ఎల్ఐపి ప్రోగ్రామ్, కంప్యూటర్ ఆధారిత బోధన, ప్రీప్రైమరీ తరగతుల ప్రారంభం వంటి సంస్కరణలు అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అలాగే జూన్ 12 నుంచి అల్పాహార పథకం ప్రారంభం కానుందని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్ మరోసారి స్పష్టంగా మాట్లాడుతూ ప్రభుత్వ బడులను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థాయిలో అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైన వసతులు, నూతనంగా ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం ద్వారా గీసుగొండను విద్యా అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా మారుస్తామని ఆయన పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ వై.వి. గణేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో బాధ్యతగా వ్యవహరించాలని, పాఠశాలలను పచ్చదనంతో నిండిన పర్యావరణహిత కేంద్రాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆటపాటలతో కూడిన బోధన ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ మొత్తం కార్యక్రమం గీసుకొండ గ్రామాన్ని ఒక్కరోజులోనే విద్యా ఉద్యమ కేంద్రంగా మార్చింది. సర్పంచ్ నాయకత్వం, వాకర్స్ అసోసియేషన్ చురుకైన భాగస్వామ్యం, అధికారుల సమన్వయంతో ప్రభుత్వ బడుల పునరుజ్జీవనానికి బలమైన సందేశం వెలువడినట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు.

# విద్యాభివృద్ధితోనే గ్రామాభివృద్ధి..

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి..

## పదో తరగతి టాపర్లకు ఘన సత్కారం..

## నీరుకుల్ల లో ఘనంగా విద్యా వారోత్సవాలు నిర్వహణ

## ఎంపీడీవో దివ్యదర్శనరావు, సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని నీరుకుల్లా గ్రామంలో విద్యా వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. నీరుకుల్లా శ్రీ మానేటి రంగనాయక స్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో దివ్యదర్శనరావు, గ్రామ సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శాలువాలు, జ్ఞాపికలు అందించి ఘనంగా సన్మానించారు. టాపర్లుగా నిలిచిన విద్యార్థుల విజయ గాథలను సభలో వివరించగా, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దివ్యదర్శనరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి విద్యే మూలస్తంభమని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, మత్తు పదార్థాలు వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. కష్టపడి చదివితే గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావచ్చని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో విద్యా ప్రమాణాల పెంపునకు గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోత్సహించడం వల్ల ఇతర విద్యార్థుల్లోనూ పోటీ భావన పెరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విద్యా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని చెప్పారు. అల్లిపూర్ సర్పంచ్ కోదాటి సాయికిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, సరైన ప్రోత్సాహం లభిస్తే వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించగలరని అన్నారు. ఉపసర్పంచ్ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన, క్రమశిక్షణ అలవర్చుకొని చదువులో ముందుండాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో పాఠశాల మంచి ప్రతిభ కనబర్చిందని తెలిపారు. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# టీఎన్జీఓ జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్ ఎన్నికపై హర్షం

## పెద్దపల్లి టీ హబ్ ఆవరణలో ఘనంగా సన్మానం

## బొంకూరి శంకర్ నాయకత్వంలో ఉద్యోగ పోరాటాలు బలపడతాయన్న ల్యాబ్ టెక్నీషియన్లు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైన నేపథ్యంలో, జిల్లా ఉపాధ్యక్షుడిగా సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ వీరగోని శ్రీనివాస్ గౌడ్ పట్ల ల్యాబ్ టెక్నీషియన్ల అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. గురువారం పెద్దపల్లి జిల్లా టీ హబ్ ఆవరణలో జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఊర కృష్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి సిద్ధ మధు ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా టీఎన్జీఓ అధ్యక్షుడిగా బొంకూరి శంకర్ వరుసగా నాలుగవ సారి ఏకగ్రీవంగా ఎన్నికై సరికొత్త చరిత్ర సృష్టించారని కొనియాడారు. వారి ఉద్యోగ పోరాట పటిమకు, నిరంతర కృషికి ఈ ఏకగ్రీవ ఎన్నిక ఒక నిదర్శనమని పేర్కొన్నారు. అలాంటి సమర్థవంతమైన నాయకత్వంలో, జిల్లా సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్, తమ మార్గదర్శకుడైన వీరగోని శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం తమందరికీ గర్వకారణమని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. శ్రీనివాస్ గౌడ్ ఎల్లప్పుడూ ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యలపై ముందుండి పోరాడుతారని, ఆయన నియామకంతో తమ విభాగానికి మరింత బలం చేకూరిందని సంతోషం వ్యక్తం చేశారు. మంచి మనసున్న నాయకుడు బొంకూరి శంకర్, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్ గౌడ్ తమ పదవీ కాలంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొని శ్రీనివాస్ గౌడ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# సాంకేతిక పరిజ్ఞానంతోనే ఉజ్వల భవిష్యత్తు

## ఐటీఐ కళాశాల ట్రైనింగ్ ఆఫీసర్ మహేందర్

## పెద్దపల్లిలో ఘనంగా అంతర్జాతీయ సాంకేతిక దినోత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సాంకేతిక పరిజ్ఞానంతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐటీఐ కళాశాల ట్రైనింగ్ ఆఫీసర్ మహేందర్ అన్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మై భారత్ పెద్దపల్లి వివేకానంద యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ సాంకేతిక దినోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈడీసీ మేనేజర్ హరీష్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ ఆఫీసర్ మహేందర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా యువత సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. టెక్నాలజీ రంగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న విప్లవాత్మక మార్పులు, యువతకు లభిస్తున్న ఉపాధి అవకాశాల గురించి విద్యార్థులకు వివరిస్తూ ప్రసంగించారు. సాంకేతికతను అందిపుచ్చుకున్న దేశాలే అభివృద్ధిలో ముందుంటాయని, విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. సుమారు 60 మంది విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరికి టెక్నాలజీ అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి, విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు ప్రశాంత్, శివ కుమార్, వివేకానంద యూత్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

